

# భారత్ ప్రతినిధి

తెలుగు దిన పత్రిక




సంపుటి: 3 సంచిక: 275 పేజీలు: 8 సంపాదకులు: రోళ్ళ రఘునాథ్ రెడ్డి ప్రచురణ: గుంటూరు బుధవారం, 29 జూలై 2026 వెల: 2 రూ/- RNI No: APTEL/2023/88990

VOLUME: 3 ISSUE: 275 PAGES: 8 EDITOR: ROLLA RAGHUNATH REDDY PUBLISHED: GUNTUR WEDNESDAY, 29 JULY 2026 PRICE: 2 Rs/- BHARATH PRATHINIDHI

## పదేళ్ల జైలు.. పది కోట్ల జరిమానా



**భవిష్యత్‌లో పేపర్ లీకులకు అడ్డుకట్ట**

**యాంటీ పేపర్ లీక్ బిల్లుపై లోక్‌సభ చర్చలో కేంద్రమంత్రి జితేంద్ర సింగ్**

భవిష్యత్‌లో పేపర్ లీక్‌లు అరికట్టేందుకే యాంటీ పేపర్ లీక్ బిల్లును తీసుకువస్తున్నట్లు కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ స్పష్టం చేశారు. మంగళవారం యాంటీ పేపర్ లీక్ బిల్లుపై లోక్‌సభలో చర్చలో మాట్లాడుతూ.. దేశ చరిత్రలోనే ఈ చట్టం ఒక మైలురాయిగా నిలుస్తుందని జితేంద్ర సింగ్ అభివర్ణించారు. విద్యార్థుల భవిష్యత్ కోసం మోదీ కృషి చేస్తున్నారని వివరించారు.



## కఠిన చర్యలు వద్దు

**నీట్ అరెస్ట్‌లపై సుప్రీం కీలక ఆదేశాలు**


## విద్యార్థులపై దమనకాండకు సమాధానం ఇవ్వండి

- దాడి చేయమని ఎవరు ఆదేశించారో చెప్పండి
- యువత ఆలోచనలను పట్టించుకోని ప్రధాని మోదీ
- యాంటీ పేపర్ లీక్ బిల్లు చర్చలో ప్రభుత్వాన్ని నిలదీసిన ప్రియాంక



## నిర్లక్ష్యాన్ని సహించను

**ముఖ్యమంత్రి చంద్రబాబు**



2

## అమరావతిలో జెనోమిక్ సొల్యూషన్ సెంటర్

- దేశంలోనే మొదటి ప్రెసిషన్ అంకాలజీ పరిశోధనకు ఒప్పందం
- సీఎం చంద్రబాబు సమక్షంలో ఎంఓయూ కుదుర్చుకున్న సంస్థ

2



## స్పష్టమైన లక్ష్యంతో రాజధాని నిర్మాణం

వివరాలు 2 లో..

### స్పీడ్, క్వాలిటీ, డెలివరీ ప్రధాన లక్ష్యం

- ఎక్కడా ఎలాంటి జాప్యం ఉండకూడదు
- పనుల్లో నెలకు 7.92 శాతం పురోగతి
- నిర్మాణ సంస్థలకు ఇబ్బందుల్లేవు
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- స్వయంగా పరిశీలిస్తానన్న సీఎం

2

రాజధాని అమరావతి నిర్మాణ పనుల్లో వేగం మరింత పెంచాలని, అనుకున్న సమయానికే ప్రతి ప్రాజెక్టు పూర్తి కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. స్పీడ్, క్వాలిటీ, డెలివరీ లక్ష్యంగా రాజధాని పనులు జరగాలని ఆయన స్పష్టం చేశారు. సచివాలయంలో మంగళవారం రాజధాని నిర్మాణ సంస్థల ప్రతినిధులు, ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షలో సీఎం పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.

## కదంతొక్కిన వైఎస్సార్సీపీ

**జగన్ పిలుపుతో రాష్ట్రవ్యాప్తంగా భారీ ధర్నాలు**

**మంత్రి లోకేశ్ రాజీనామాకు డిమాండ్**



### 30న శ్రీకాకుళం జిల్లాలో జగన్ పర్యటన

**జైలులో అప్పలరాజుతో ములాఖత్**

వివరాలు 2 లో..

## టీడీపీ లైన్ దాటను!

**త్రిసభ్య కమిటీకి స్పష్టం చేసిన ఉమా**

**అధిష్టానానికి వ్యతిరేకంగా వ్యవహరించే వ్యక్తిని కాదు**

**వైసీపీ నేతలతో వేదిక పంచుకోవడంపై వివరణ**

**ఉమా వివరణతో సంతృప్తి చెందిన పార్టీ!**



వైసీపీ నేతలతో ఒకే వేదిక పంచుకున్న వివాదంపై శాసనసభ్యుడు బోండా ఉమా వివరణ ఇచ్చారు

వివరాలు 2 లో..



## వైసీపీ విధ్వంసం నుండి రాష్ట్రాన్ని గాడిలో పెట్టాం

**రెండేళ్ల పాలనపై ప్రజల్లో సంతృప్తి**

**మంత్రి టీజీ భరత్ గుప్తా**

2



## 'వీబీజీరామ్ జీ'తో ఎల్‌నినోకు చెక్

రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

## చౌక డిపోల్లో స్టీమ్ రైస్

- దేశంలోనే తొలిసారి కాకినాడ జిల్లాలో.. అమలు
- త్వరలో కందిపప్పు అందిస్తాం
- మంత్రి నాదెండ్ల మనోహర్



వివరాలు 2 లో..

## భక్తులు మోసపోవద్దు

ప్లాట్లు కొంటే వీఐపీ దర్శనం అంటూ తప్పుడు ప్రచారం..

సోషల్ మీడియాలో ఎస్పీపీ డెవలపర్స్ రీల్స్

పోలీసులకు టీటీడీ ఫిర్యాదు

2



### శ్రీవారి సేవను విస్తరింపజేస్తాం

- టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర



## అన్ని దారులు అప్పన్న కొండ వైపే

- సింహగిరి ప్రదక్షిణకు పోటెత్తిన లక్షలాది భక్తులు
- నమో నారసింహా, అప్పన్న నామస్మరణతో మారుమోగిన విశాఖ





# అమరావతిలో జెనోమిక్ సొల్యూషన్ సెంటర్

**ఏపీ ప్రభుత్వంతో ఎంఓయూ కుదుర్చుకున్న ఆస్ట్రాజెనెకా ఇండియా**

**దేశంలోనే మొదటి ప్రెసిషన్ అంకాలజీ పరిశోధనకు ఒప్పందం**

**సీఎం చంద్రబాబు సమక్షంలో ఎంఓయూ కుదుర్చుకున్న ఫార్మా సంస్థ**

**అమరావతి** : కాన్సర్ రంగంలో జన్యుపరమైన పరిశోధనల ద్వారా వైద్య చికిత్సలను అందించేందుకు వీలుగా కీలకమైన ముందడుగు పడింది. అమరావతిలో ఇంటిగ్రేటెడ్ ప్రెసిషన్ అంకాలజీ విధానాన్ని ప్రారంభించేందుకు వీలుగా అంతర్జాతీయ ఫార్మాసుటికల్, బయో టెక్నాలజీ దిగ్గజ సంస్థ ఆస్ట్రాజెనెకా ఇండియా ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. అమరావతిలో ఇంటిగ్రేటెడ్ జెనోమిక్స్ సొల్యూషన్ సెంటర్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వంతో ఎంఓయూ కుదుర్చుకుంది. సీఎం చంద్రబాబు నాయుడు సమక్షంలో వైద్యారోగ్యశాఖ- ఆస్ట్రాజెనెకా ఇండియా సంస్థల ప్రతినిధులు ఒప్పందాలపై సంతకాలు చేశారు. రిలయన్స్‌కు చెందిన స్ట్రాండ్ లైఫ్ సైన్సెస్, క్యూఆర్ఏఐ సంస్థలతో కలిసి ఆస్ట్రా జెనెకా ఇండియా ఇంటిగ్రేటెడ్ జెనోమిక్ సొల్యూషన్స్ సెంటర్ ఏర్పాటు చేయనుంది. అమరావతిలో దేశంలోనే మొట్టమొదటి ఇంటిగ్రేటెడ్ ప్రెసిషన్ అంకాలజీ చికిత్సా విధానాన్ని ప్రారంభించేందుకు ఈ ఎంఓయూ కుదుర్చుకున్నారు. ఊపిరితిత్తులు, రొమ్ము కాన్సర్ రోగుల కోసం అధునాతన జన్యు పరీక్షలు, బయోమార్కర్ టెస్టింగ్ చేసేందుకు వీలుగా ఇంటిగ్రేటెడ్ జెనోమిక్ సొల్యూషన్ సెంటర్‌ను ఆస్ట్రా జెనెకా ఏర్పాటు చేయనుంది. అమరావతి క్వాంటం వ్యాలీ- ఆస్ట్రా జెనెకా ఇండియా భాగస్వామ్యంతో ఇంటిగ్రేటెడ్ ప్రెసిషన్ అంకాలజీ చికిత్సా విధానాన్ని ప్రారంభించనున్నారు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ , నెక్ట్స్ జనరేషన్ సీక్వెన్సింగ్ , ఆధునిక జన్యుచికిత్సా విధానాల్ని వినియోగించి కాన్సర్ ప్రారంభదశలోనే గుర్తించి శరీర తత్వానికి అనుగుణంగా చికిత్స అందించేలా ఈ ఇంటిగ్రేటెడ్ ప్రెసిషన్ అంకాలజీ విధానం ఉపకరించనుంది. ఊపిరితిత్తుల కాన్సర్ ను ముందుగా గుర్తించేందుకు ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ తో కూడిన ఎక్స్ రే ఆధారిత వ్యవస్థను ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఏర్పాటు చేయనుంది. తద్వారా రోగులను వేగంగా స్క్రీనింగ్, డయాగ్నోస్టిక్ సేవలు అందటం తో పాటు ఎలాంటి జాప్యం లేకుండా చికిత్స చేసేందుకు వీలుగా మార్గం సుగమం కానుంది.

### వైద్య రంగంలో పరిశోధనలకు క్వాంటంవ్యాలీ సేవలు

ప్రజలందరికీ అందుబాటులో అత్యాధునిక వైద్య సదుపాయాలను తీసుకురావటమే ఈ ఒప్పందం లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఫార్మా, బయో టెక్నాలజీ రంగాల్లో క్వాంటం పరిశోధనలు జరగాల్సి ఉందని సీఎం సూచించారు. కాలుష్యం లాంటి బాహ్య కారణాల వల్ల కూడా ప్రమాదకరమైన కాన్సర్ బారిన పడుతున్నారని... ముందే గుర్తించి చికిత్సలు అందించటం ద్వారా రోగులకు ప్రయోజనం కలుగుతుందని అన్నారు. వైద్య రంగంలోని వ్యవస్థలు ప్రిడిక్టివ్, ప్రివెంటివ్, క్యూరేటివ్ విధానంలో పనిచేయాలని సీఎం సూచించారు. ఏపీలో సంజీవని ప్రాజెక్టు ద్వారా రాష్ట్రంలోని ప్రతీ పౌరుడి హెల్త్ ప్రొఫైల్ ను డిజిటల్ రికార్డులుగా మారుస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. వైద్యారోగ్య రంగంలో మరింత వేగంగా ట్రాన్స్‌ఫర్మేషన్ జరగాల్సి ఉందని తెలిపారు. కేన్సర్ తో పాటు ఇతర వ్యాధులపై కూడా అమరావతి క్వాంటం వ్యాలీ నుంచి విస్తృతంగా పరిశోధనలు జరగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఎస్ జి.సాయి ప్రసాద్, ఆస్ట్రాజెనెకా ఇండియా ఎండీ ఏ. ప్రవీణ్ రావు , స్ట్రాండ్ లైఫ్ సైన్సెస్, క్యూర్ ఏఐ సంస్థల ప్రతినిధులు, వైద్యారోగ్యశాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# 30న శ్రీకాకుళం జిల్లాలో జగన్ పర్యటన

**జైలులో మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజుతో ములాఖత్**



**అమరావతి** : శ్రీకాకుళం జిల్లాలో వైయస్ జగన్ ఈనెల 30న పర్యటించనున్నారు.అంపోలు జిల్లా జైలులో మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజుతో ములాఖత్‌కు వెళతారు.అక్రమ కేసులు, రాజకీయ వేధింపులకు గురవుతున్న పార్టీ నాయకులకు అండగా వైఎస్సార్‌సీపీ ఉంటుందని భరోసా ఇవ్వనున్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ ఈనెల 30న శ్రీకాకుళం జిల్లాలో పర్యటించనున్నారు. అక్రమ కేసులో అరెస్ట్ అయి శ్రీకాకుళం సమీపంలోని అంపోలు జిల్లా జైలులో రిమాండ్‌లో ఉన్న మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ నాయకుడు డాక్టర్ సీదిరి అప్పలరాజును వైయస్ జగన్ ములాఖత్ ద్వారా కలుసుకుని పరామర్శించనున్నారు. డాక్టర్ సీదిరి అప్పలరాజును పరామర్శించి, ఆయనకు, కుటుంబ సభ్యులకు పార్టీ తరపున పూర్తి భరోసా కల్పించేందుకు వైయస్ జగన్ శ్రీకాకుళం జిల్లాలో పర్యటించనున్నారు.




# నీట్ నిరసనకారులకు ఊరట

**కేసులు ఎత్తేసిన బీహార్, అస్సాం ప్రభుత్వాలు**

**న్యూఢిల్లీ,జూలై28:** నీట్ యూజీ పరీక్షల వ్యవహారంలో ఆందోళనలు చేపట్టిన విద్యార్థులు, నిరసనకారులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి భారీ ఊరట లభించింది. నిరసనల సందర్భంగా విద్యార్థులపై నమోదైన అన్ని కేసులను ఉపసంహరించుకోవాలని అస్సాం, బిహార్ ప్రభుత్వాలు కీలక నిర్ణయం తీసుకున్నాయి. రాజస్థాన్ ప్రభుత్వం కూడా త్వరలోనే ఇదే బాటలో నడవనుందని సమాచారం.ఈ అంశంపై కాక్రోచ్ జనతా పార్టీ ప్రతినిధులతో చర్చించిన కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులు స్పష్టమైన హామీ ఇచ్చారు. అస్సాం, బిహార్ తరహాలోనే రాజస్థాన్‌లోనూ విద్యార్థులపై నమోదైన ఎఫ్ఐఆర్‌లను ఉపసంహరించుకుంటామని తెలిపినట్లు సీజేపీ అధికార ప్రతినిధి సౌరవ్ దాస్ వెల్లడించారు. మరోవైపు విద్యార్థుల భవిష్యత్తు, విద్యా వ్యవస్థలో సంస్కరణలను దృష్టిలో ఉంచుకుని అస్సాం హోం శాఖ ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేసింది. జులై 26 సాయంత్రం 6 గంటల వరకు నమోదైన 5 కేసుల్లో అరెస్టైన 13 మందిని త్వరితగతిన సమీక్షించి విడుదల చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించింది. అంతేకాకుండా నిరసనల్లో పాల్గొన్న అభ్యర్థులు లేదా విద్యార్థులపై భవిష్యత్తులో ఎలాంటి చట్టపరమైన చర్యలు ఉండబోవని అస్సాం హోమ్ అండ్ పొలిటికల్ డిపార్ట్‌మెంట్ ప్రకటనలో స్పష్టం చేసింది. ప్రభుత్వాల ఈ నిర్ణయంతో వేలాది మంది విద్యార్థులు, వారి కుటుంబసభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# స్పష్టమైన లక్ష్యంతో రాజధాని నిర్మాణం

- స్పీడ్, క్వాలిటీ, డెలివరీ ప్రధాన లక్ష్యం
- ఎక్కడా ఎలాంటి జాప్యం ఉండకూడదు
- పనుల్లో నెలకు 7.92 శాతం పురోగతి
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- స్వయంగా పనులు పరిశీలిస్తానన్న సీఎం



**అమరావతి** :రాజధాని అమరావతి నిర్మాణ పనుల్లో వేగం మరింత పెంచాలని, అనుకున్న సమయానికే ప్రతి ప్రాజెక్టు పూర్తి కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. స్పీడ్, క్వాలిటీ, డెలివరీ లక్ష్యంగా రాజధాని పనులు జరగాలని ఆయన స్పష్టం చేశారు. సచివాలయంలో మంగళవారం రాజధాని నిర్మాణ సంస్థల ప్రతినిధులు, ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షలో సీఎం పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఆర్థికంగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూస్తున్నందున పనుల్లో ఏమాత్రం జాప్యం ఉండకూడదని హెచ్చరించారు.రాజధాని అమరావతి నిర్మాణ పనుల్లో వేగం మరింత పెరగాలని, అనుకున్న సమయానికి ప్రతి ప్రాజెక్టు పూర్తి కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. స్పీడ్, క్వాలిటీ, డెలివరీ లక్ష్యంగా రాజధాని పనులు జరగాలని సీఎం అన్నారు. గతంతో పోల్చితే పనుల్లో వేగం కొంత మేర పెరిగినా ఇంకా వేగం పెంచాలన్నారు. ఒక నిర్మాణ సంస్థగా రాజధాని పనులు చేపట్టడం గొప్ప అవకాశమని, ఆ అవకాశాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని సీఎం సూచించారు.

### జాప్యం ఎక్కడా ఉండకూడదు


ఆర్థికంగా ఎటువంటి సమస్యలు లేకుండా ప్రభుత్వం చూస్తున్న నేపథ్యంలో పనుల్లో ఎక్కడా జాప్యం ఉండకూడదని సీఎం స్పష్టం చేశారు. సచివాలయంలో రాజధాని అమరావతి నిర్మాణ సంస్థల ప్రతినిధులతో ముఖ్యమంత్రి మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. రాజధానిలో 95 ప్రాజెక్టులకు సంబంధించి 50,999 కోట్ల విలువైన పనులు చేపట్టగా, నెలకు కనీసం 7.92 శాతం పనులు జరగాలని సూచించారు. భూసేకరణ, నిధుల సమీకరణ, అనుమతులు, డిజైన్లు లాంటి అంశాల్లో అన్ని శాఖలు, ఉన్నతాధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

### పచ్చదనం పెంపుపై దృష్టి

అమరావతి అంటే కేవలం 29 గ్రామాల సమాహారంగా కాకుండా విజయవాడ, గుంటూరుతో కలిపి చూడాలన్నారు. అందుకు తగిన విధంగా ఆయా ప్రాంతాల్లో మౌలిక వసతుల ప్రాజెక్ట్ పనులు జరగాలన్నారు. రోడ్ల నిర్మాణంతో పాటు పచ్చదనం పెంపుపైనా ప్రత్యేక దృష్టిపెట్టాలని సూచించారు. తాను కూడా స్వయంగా ఇకపై రాజధాని పనులను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తానని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ సుదీర్ఘ సమీక్షా సమావేశంలో మంత్రి నారాయణ, సీఎస్ సాయిప్రసాద్, ఉన్నతాధికారులు, కాంట్రాక్టు సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యాన్ని సహించను

- కష్టకాలంలో రైతులకు అండగా ఉండాలి
- తాగునీటి సమస్య తలెత్తకూడదు
- ప్రతి పంటకు బీమా నమోదు చేయించే బాధ్యత కలెక్టర్లదే
- నిరంతరం మానిటరింగ్ చేసేలా ఎల్ నినో కంట్రోల్ రూమ్
- ముఖ్యమంత్రి చంద్రబాబు



**అమరావతి** : ఎల్ నినో కష్టకాలంలో రైతులను ఆదుకోవాలని... వారికి సరైన సమాచారాన్ని సహకారాన్ని అందిస్తూ అండగా నిలవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో ఎల్ నినో ప్రభావం, ప్రభుత్వ పరంగా తీసుకోవాల్సిన చర్యలు, రైతుల్లో కల్పించాల్సిన అవగాహనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్షించారు. ఎల్ నినో ప్రభావం ఏ మేరకు ఉంటుంది... దీనికి సంబంధించిన యాక్షన్ ప్లాన్ వంటి అంశాలను సీఎం చంద్రబాబుకు అధికారులు వివరించారు. జూలై నెలలో 69 శాతం లోటు వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. వచ్చే మూడు నెలల్లో సరాసరి 35 నుంచి 40 శాత మేర లోటు వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందన్న అధికారులు... జూన్ ఉ నవంబర్ మధ్య 844 మి.మీ వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా 551 మి.మీ మాత్రమే నమోదయ్యే అవకాశం ఉందని వివరించారు. అంచనాలకు మించి ఎల్‌నినో ప్రభావం ఉండబోతోందని అధికారులు తెలిపారు. ప్రస్తుతానికి ఉన్న అంచనాల ప్రకారం అన్ని జిల్లాల్లోనూ ఎల్‌నినో ప్రభావం చూపిస్తోందని, ఎక్కువగా పశ్చిమ గోదావరి, ప్రకాశం, అన్నమయ్య, కృష్ణా, కడప జిల్లాల్లో వర్షాభావ పరిస్థితులు నెలకొంటాయని అధికారులు చెప్పారు. 2.78 లక్షల హెక్టార్లలో పత్తి, 1.07 లక్షల హెక్టార్లలో వరిపై ప్రభావం చూపిస్తుందని అధికారులు తెలిపారు. శ్రీకాకుళం జిల్లా పరిధిలోనే వరి పంటకు ఎక్కువ నష్టం వాటిల్లే అవకాశం ఉందని ముఖ్యమంత్రికి వివరించారు. వంశధార నుంచి జలాలు అందుబాటులోకి వస్తే వాటిని సద్వినియోగం చేసుకుంటూ పంటలను కాపాడాలని సీఎం సూచించారు. రాష్ట్రంలో 122 హై రిస్క్ మండలాలను గుర్తించామని అధికారులు సీఎంకు వివరించడంతో... హై రిస్క్ మండలాల్లో బోరు ఆధారంగా పంటలను కాపాడుకునే అంశాన్ని పరిశీలించాలని ఆదేశించారు. ఆగస్ట్ 3 నుంచి అవగాహన కార్యక్రమాలు, వరికి ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి, అత్యవసర విత్తన ప్రణాళికను రూపొందించినట్లు అధికారులు తెలిపారు. కంది, ఆముదం, మినుము పంటలను ఇప్పటికే కొందరు ప్రత్యామ్నాయ పంటలుగా వేస్తున్నారని చెప్పారు. ఫసల్ బీమా యోజన, వాతావరణ ఆధారిత పంటల బీమా పథకం కింద ఈ నెల 31వ తేదీ వరకు నమోదు ప్రక్రియ కొనసాగిస్తున్నామని... అయితే వరి పంటకు ఆగస్ట్ 15 వరకు సమయం ఉందని అధికారులు వివరించారు. ఇప్పటి వరకు 6.30 లక్షల హెక్టార్ల మేర పంటలను బీమాలో నమోదు చేశామని అధికారులు తెలిపారు. దీనిపై ముఖ్యమంత్రి స్పందిస్తూ... వేసిన ప్రతి పంటకు బీమా నమోదు చేయాల్సిందేనని... ఏ పంటకైనా బీమా నమోదు చేయకపోతే... దానికి కలెక్టర్లే బాధ్యత వహించాలని ముఖ్యమంత్రి హెచ్చరించారు. అలాగే తాగునీటి సమస్య ఉత్పన్నం కాకుండా చూసుకోవాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. పశుగ్రాసానికి ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టినట్లు అధికారులు వివరించారు. 5 నెలలకు సరిపడా 286.30 లక్షల మెట్రిక్ టన్నుల పశుగ్రాసం అందుబాటులో ఉంచామని అధికారులు చెప్పారు. అయితే 5 నెలలకు సరిపడా పశుగ్రాసం సిద్ధం చేసుకుంటే సరిపోదని... ఎల్ నినో ప్రభావం ఏడాది పొడవునా కన్పించే సూచనలు ఉండడంతో ఏడాదికి అవసరమైన పశుగ్రాసాన్ని అందుబాటులో ఉంచుకునేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.

### ఎల్ నినోపై ప్రతివారం నివేదికలు


ఈ సమీక్ష సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ..."ఎల్ నినో ప్రభావాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసుకోవాలి. వరదలు, తుఫాన్లు వచ్చినప్పుడు ఎలా మానిటర్ చేశారో... అదే విధంగా ఎల్ నినో అంశాన్ని మానిటర్ చేయాలి. పరిస్థితిని ఎప్పటికప్పుడు అంచనా వేయాలి... వచ్చిన డేటాను విశ్లేషించాలి.. విశ్లేషించిన డేటా ఆధారంగా సూచనలివ్వాలి.. వాటిని క్షేత్రస్థాయిలో అమలు చేసేలా రైతు సేవా కేంద్రాల సిబ్బందిని అప్రమత్తం చేయాలి. ఏయే ల్యాండ్ పార్శిళ్లల్లోని పంటలకు ఇబ్బందులో గమనించాలి. అక్కడ బోర్లు ఏమైనా అందుబాటులో ఉన్నాయా..? అనే సమాచారంతో రైతులకు సరైన గైడెన్స్ ఇచ్చేలా వ్యవస్థలను ఉపయోగించుకోవాలి. అలాగే సదురు ప్రాంతంలో భూగర్భ జలాల పరిస్థితిని కూడా తెలుసుకోవాలి. ఈ సమాచారానికి అనుగుణంగా రైతు సేవా కేంద్రాల ద్వారా ఆ ల్యాండ్ పార్శిళ్లకు చెందిన రైతులకు సరైన గైడెన్స్ ఇచ్చేలా అధికారులు కృషి చేయాలి. ఎల్ నినో ప్రభావం ఏ స్థాయిలో ఉండబోతోందనేది రైతులకు ముందుగానే చెప్పాలి. రైతులకు సరైన సమాచారం అందించగలిగితే... పెట్టుబడి వృధా కాదు"అని ముఖ్యమంత్రి అన్నారు.

### ఎల్ నినో ఉపద్రవాన్ని అధిగమించడం ఓ సవాల్

"ఇక పశుగ్రాసం విషయంలో ఎలాంటి ఇబ్బందులు రాకూడదు. పశువులకు దాణా కొరత ఉండకూడదు. పాల ఉత్పత్తి ఎంత మాత్రమూ తగ్గడానికి వీల్లేదు. ఈ మేరకు వీబీజీ రామ్ జీ పథకాన్ని ఎల్ నినోలో పూర్తిగా వినియోగించుకోవాలి. అలాగే ఉద్యాన పంటలకు జీ రామ్ జీ నిధులను వాడుకోవచ్చు. ఎల్ నినో ఉపద్రవాన్ని అధికార యంత్రాంగం ఓ సవాల్ గా తీసుకుని పని చేయాలి. మార్కెట్ కమిటీలు, నీటి సంఘాల సభ్యులను ఎల్ నినో అవగాహన కార్యక్రమాల్లో భాగస్వాములను చేయాలి. పరిస్థితులను అంచనా వేసేందుకు... రైతులకు సూచనలు చేసేందుకు.. అలాగే వాతావరణ పరిస్థితులను.. పంటలను అధ్యయనం చేసేందుకు వ్యవసాయ యూనివర్సిటీ విద్యార్థుల సేవలను వినియోగించుకోవాలి. ఈ మేరకు ఆర్ఎస్కే సిబ్బందిని కన్వీనర్లుగా నియమించుకుని కార్యాచరణ అమలు కమిటీలను ఏర్పాటు చేసుకోవాలి. మంత్రి మొదలుకుని అధికార యంత్రాంగం మొత్తం క్షేత్ర స్థాయిలో పర్యటనలు చేస్తూ ఉండాలి. ఎల్ నినో వంటి ఉత్పాతాలు సంభవించిన సందర్భాల్లో డెయిరీ, ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి. ఎల్ నినో యాక్షన్ ప్లాన్ అమలు చేసే విషయంలో శాఖల మధ్య సమన్వయం తప్పకూడదు. కూరగాయల ధరలు సహా నిత్యావసరాలు ధరలు పెరగకుండా చర్యలు తీసుకోవాలి. మొబైల్ రైతు బజార్లను జిల్లాకొకటి చొప్పున ఏర్పాటు చేయాలి. వీటిని రైతులు లేదా డ్వాక్రా మహిళలకు అందించాలి"అని సీఎం చంద్రబాబు సూచించారు. ఈ సమీక్షకు మంత్రి అచ్చెన్నాయుడు, వ్యవసాయ శాఖ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు హాజరయ్యారు

# భక్తులు.. మోసపోవద్దు

- ప్లాట్లు కొంటే వీఐపీ దర్శనం అంటూ తప్పుడు ప్రచారం..
- సోషల్ మీడియాలో ఎస్సీపీ డెవలపర్స్ రీల్స్
- పోలీసులకు టీటీడీ ఫిర్యాదు



**తిరుపతి** : ప్లాట్లు కొనుగోలు చేస్తే జీవితాంతం శ్రీవారి వీఐపీ బ్రేక్ దర్శనం కల్పిస్తామంటూ సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్న ఎస్సీపీ డెవలపర్స్ సంస్థపై కఠిన చర్యలు తీసుకోవాలని టీటీడీ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ ప్రచారానికి తమకు ఎలాంటి సంబంధం లేదని, ఇలాంటి తప్పుడు వాణిజ్య ప్రకటనలు నమ్మి మోసపోవద్దని భక్తులకు టీటీడీ విజ్ఞప్తి చేసింది. టీటీడీ, శ్రీవారి ప్రతిష్టను వ్యాపార ప్రయోజనాల కోసం వాడుకుంటే చట్టపరమైన చర్యలు తప్పవని విజిలెన్స్ అధికారులు హెచ్చరించారు. సోషల్ మీడియాలో ఎస్సీపీ డెవలపర్స్ పేరుతో కొంతమంది వ్యక్తులు తిరుపతి హైవేలో ప్లాట్లు కొనుగోలు చేస్తే 'జీవితాంతం శ్రీవారి వీఐపీ బ్రేక్ దర్శనం' కల్పిస్తాం అంటూ ప్రచారం చేస్తున్న రీల్స్‌ను టీటీడీ తీవ్రంగా ఖండించింది. ఈ ప్రచారానికి టీటీడీతో ఎలాంటి సంబంధం లేదని, ఇటువంటి హామీలు ఇచ్చే అధికారం ఏ ప్రైవేటు సంస్థకు, వ్యక్తికి లేదని టీటీడీ స్పష్టం చేసింది.

### నిబంధనల ప్రకారమే దర్శనాలు

శ్రీవారి దర్శనానికి సంబంధించిన అన్ని విధానాలు, సేవలు, టికెట్లు పూర్తిగా టీటీడీ నిబంధనలు, మార్గదర్శకాల ప్రకారమే అమలులో ఉంటాయి. ఎవరైనా వ్యక్తులు లేదా సంస్థలు భక్తులను ఆకర్షించేందుకు టీటీడీ పేరు, శ్రీవారి పేరు, దర్శనాల పేరును ఉపయోగించి తప్పుడు ప్రచారం చేయడం అత్యంత బాధ్యతారాహిత్యమైన చర్య అని అధికారులు మండిపడ్డారు.

### అధికారిక వెబ్‌సైట్ చూడాలి

భక్తులు ఇటువంటి తప్పుడు ప్రకటనలు, సోషల్ మీడియా రీల్స్, వాణిజ్య ప్రకటనలను నమ్మి మోసపోవద్దని టీటీడీ విజ్ఞప్తి చేసింది. శ్రీవారి దర్శనాలకు సంబంధించిన అధికారిక సమాచారం కోసం టీటీడీ అధికారిక ప్రకటనలు, వెబ్‌సైట్, అధికారిక సోషల్ మీడియా వేదికలను మాత్రమే విశ్వసించాలని భక్తులను టీటీడీ అధికారులు కోరారు.

### సంస్థపై పోలీసులకు ఫిర్యాదు

టీటీడీ విజిలెన్స్ అధికారులు సదరు ప్రకటన కోసం పరిశోధించే క్రమంలో ఆ సంస్థ తమ వ్యాపార ప్రకటనను సోషల్ మీడియా నుంచి తీసివేసినట్లు విజిలెన్స్ అధికారులు గుర్తించారు. అయినప్పటికీ వారిపై చట్టపరమైన తీవ్ర చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. టీటీడీ పేరు, శ్రీవారి ప్రతిష్ఠను వ్యాపార ప్రయోజనాల కోసం దుర్వినియోగం చేస్తూ భక్తులను తప్పుదోవ పట్టించిన సదరు సంస్థపై కఠిన చర్యల నిమిత్తం పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు అధికారులు వెల్లడించారు.

భారత్ ప్రతినిధి
తెలుగు దిన పత్రిక
గుంటూరు
బుధవారం, 29 జూలై 2026
వార్తలు



## ఐటి హబ్ లో భాగస్వామ్యం కావాలి : జిల్లా కలెక్టర్

**గుంటూరు, 28 జూలై 2026, భారత్ ప్రతినిధి :** గుంటూరు ఐటి హబ్ గా అభివృద్ధి చెందుటకు నగరవాసులు భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ సి.యం.సాయికాంత్ వర్మ పిలుపునిచ్చారు. జిల్లాను ఐటి హబ్ గా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. కమర్షియల్ భవనాలు, కార్యాలయ స్థలాలు, భూములు ఉన్న యజమానులు ష్ట్రజూం:/ఉఅఅటతీఋ.ఖజూ.స్త్రశీజ.ఱఅ వెబ్ సైట్ లో ఉచితంగా పేర్లను నమోదు చేసుకోవచ్చన్నారు. ఆస్తులను విక్రయించేందుకు, అద్దెకు, లీజుకు ఇవ్వడానికి ఆసక్తి ఉన్నవారు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ముంగళవరం విడుదల చేసిన ఒక ప్రకటనలో కోరారు.

# పారదర్శకంగా మెగా డీఎస్సీ



వైసీపీ నేతల కొత్త డ్రామా : ఎమ్మెల్యే గళ్ళా మాధవి

**గుంటూరు, 28 జూలై 2026, భారత్ ప్రతినిధి :** మెగా డీఎస్సీ నియామకాల్లో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తున్న వైసీపీ నేతలు తమ ఆరోపణలను ఆధారాలతో నిరూపించాలని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి సవాల్ విసిరారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, రాష్ట్రంలో అత్యంత పారదర్శకంగా నిర్వహించిన మెగా డీఎస్సీ పై వైసీపీ చేస్తున్న ఆరోపణలు నిరాధారమని మండిపడ్డారు. మెగా డీఎస్సీ ద్వారా వేలాది మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించిన కూటమి ప్రభుత్వ విజయాన్ని జీర్ణించుకోలేక వైసీపీ విష ప్రచారానికి తెరలేపిందన్నారు. పరీక్షలు రాసి అర్హత సాధించిన అభ్యర్థులను, వారి కష్టాన్ని, వారి కుటుంబాల ఆశ యాలను అవమానించే విధంగా వైసీపీ వ్యవహరిస్తోందని విమర్శించారు. వైసీపీ నాయకులు డీఎస్సీ పై చేస్తున్న ఆరోపణలు విద్యార్థుల ప్రతిభను కించపరిచే చర్యలేనని, ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులందరినీ అనుమానాస్పదంగా చూపిస్తూ యువతలో గందరగోళం సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని పేర్కొన్నారు. మెగా డీఎస్సీ పై అక్రమాలు జరిగాయని చెబుతున్న వైసీపీ నేతలు బహిరంగ చర్చకు రావాలని పలుమార్లు టీడీపీ ప్రజాప్రతినిధులు సవాలు విసిరినా ఒక్క ఆధారంకూడా చూపించలేకపోయారని ఎద్దేవాచేశారు. నారా లోకేష్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్న వైసీపీ నేతలు ముందుగా తమ ఆరోపణలను నిరూపించాలని సూచించారు. మెగాడీఎస్సీపైకోర్టులను ఆశ్రయించిన వైసీపీ అనుబంధ వర్గాలు అక్కడ కూడా ఎలాంటి ఆధారాలు చూపించలేకపోయాయని, చివరకు వారి న్యాయవాదులే క్షమాపణలు చెబుతూ కేసులను ఉపసంహరించుకున్న విషయాన్ని ప్రజలు గమనించాలన్నారు. అలాంటి పరిస్థితుల్లోనూ మళ్లీ అదే అంశంపై రాజకీయ డ్రామాలు చేయడం హాస్యాస్పదమని వ్యాఖ్యానించారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు రాకూడదనే దురుద్దేశంతో నోటిఫికేషన్ విడుదలైనప్పటి నుంచి వివిధ కోర్టుల్లో దాదాపు 240 కేసులు వేయించారని ఆరోపించారు. అయినప్పటికీ కూటమి ప్రభుత్వం వెనక్కి తగ్గకుండా కేవలం 148రోజుల్లోనే 16,347 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసి రికార్డు సృష్టించిందన్నారు. జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో ఒక్క మెగా డీఎస్సీ కూడా నిర్వహించలేదని, జాబ్ క్యాలెండర్ పేరుతో నిరుద్యోగులను మోసం చేశారని విమర్శించారు. ప్రభుత్వ ఉద్యోగాల కల్పనలో పూర్తిగా విఫలమైన వైసీపీ ఇప్పుడు ఉద్యోగాలు ఇచ్చిన ప్రభుత్వాన్ని ప్రశ్నించడం విడ్డూరంగా ఉందన్నారు. వాలంటీర్, సచివాలయ నియామకాల సమయంలో ఉద్యోగాలు అమ్ముకున్నారనే ఆరోపణలు స్వయంగా వారి పార్టీ ఎంపీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. వైసీపీ పాలనలో జరిగిన గ్రూప్-1 పరీక్షల వ్యవహారం, పేపర్ల మూల్యాంకనంలో చోటుచేసుకున్న వివాదాలు రాష్ట్ర ప్రజలకు తెలుసన్నారు. అర్హత లేని వ్యక్తులతో పరీక్షా పత్రాలు దిద్దించారని వచ్చిన ఆరోపణల కారణంగా వందలాది మంది అభ్యర్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని పేర్కొన్నారు. కడప జిల్లా పరిషత్‌లో కారుణ్య నియామకాల పేరుతో జరిగిన అక్రమాలు, ఫేక్ నియామకాల వ్యవహారం, లంచాల ఆరోపణలు కూడా వైసీపీ పాలనలోనే వెలుగుచూశాయని గుర్తు చేశారు. అదేవిదంగా 2006 డీఎస్సీ పరీక్షల సమయంలో కడప జిల్లాలో జరిగిన ఓఎంఆర్ షీట్ల అక్రమాల ఆరోపణలను ప్రస్తావిస్తూ, నిరుద్యోగుల జీవితాలతో ఆడుకున్న చరిత్ర వైసీపీ కుటుంబానిదేనని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి పథంలో నడిపించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిరంతరం కృషి చేస్తున్నారని, దేశ విదేశాల నుంచి పెట్టుబడులు తీసుకువచ్చి రాష్ట్ర భవిష్యత్తును బలోపేతం చేస్తున్నారని తెలిపారు. గత ఐదేళ్ల అరాచక పాలన వల్ల రాష్ట్ర ప్రతిష్ఠ దెబ్బతిన్నప్పటికీ, కూటమి ప్రభుత్వం ప్రజల్లో విశ్వాసం నింపుతూ ముందుకు సాగుతోందన్నారు. మెగా డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు సాధించిన వేలాది మంది యువత ప్రతిభను అవమానించే రాజకీయాలు మానుకోవాలని, అక్రమాలు జరిగాయని చెబితే ఆధారాలు చూపాలని, లేకపోతే ప్రజలకు క్షమాపణ చెప్పాలని వైసీపీ నాయకులకు ఎమ్మెల్యే గళ్ళా మాధవి సవాల్ విసిరారు.

# పేరుకే 200 సీసీ కెమెరాలు !

### గుంటూరు ప్రభుత్వాసుపత్రిలో భద్రత గాలికా?
### నెలలుగా పనిచేయని కెమెరాలు..
### వైద్యులు, రోగుల రక్షణపై ప్రశ్నలు




**గుంటూరు, 28 జూలై 2026, భారత్ ప్రతినిధి :** గుంటూరు ప్రభుత్వాసుపత్రిలో భద్రతా వ్యవస్థపై తీవ్ర ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆసుపత్రిలో 200కు పైగా సీసీ కెమెరాలు ఉన్నాయని చెబుతున్నప్పటికీ, వాటిలో గణనీయమైన సంఖ్యలో కెమెరాలు నెలల తరబడి పనిచేయడం లేదని సమాచారం. ముఖ్యంగా సీనియర్ అసిస్టెంట్స్ విభాగం, పీజీ వైద్యుల హాస్టళ్లు, ఇంటర్న్ వైద్యులు నివసించే వసతి గృహాల వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పని చేయడం లేదని ఆరోపణలు ఉన్నాయి. ఈ విషయం ఆసుపత్రి అధికారుల దృష్టికి వెళ్లినా మరమ్మతుల విషయంలో ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఆసుపత్రిలో విధులు నిర్వహించే వైద్యులు, పీజీ విద్యార్థులు, ఇంటర్న్ వైద్యుల భద్రతకు సీసీ కెమెరాలు కీలకమైనప్పటికీ, అవే పనిచేయకపోవడం తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. భద్రతా లోపాల కారణంగా ఏదైనా అవాంఛనీయ ఘటన జరిగితే బాధ్యత ఎవరు వహిస్తారనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. మరోవైపు, ఆసుపత్రికి వచ్చే రోగులు, వారి బంధువులు సెల్ ఫోన్లు పోయాయంటూ తరచూ ఫిర్యాదులు చేస్తున్నప్పటికీ, సీసీ కెమెరాలు పనిచేయకపోవడంతో దర్యాప్తుకు అవసరమైన దృశ్యాలు లభించడం లేదని ఆరోపణలు ఉన్నాయి. దీంతో బాధితులు న్యాయం కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని అంటున్నారు.

**సమాధానం చెప్పాల్సిన ప్రశ్నలు:**

ఆసుపత్రిలో మొత్తం ఎన్ని సీసీ కెమెరాలు ఉన్నాయి? ప్రస్తుతం పనిచేస్తున్నవి ఎన్ని? నెలలుగా పనిచేయని కెమెరాలను ఎందుకు బాగు చేయలేదు? భద్రతా వ్యవస్థ పర్యవేక్షణలో ఎవరి నిర్లక్ష్యం ఉంది? వైద్యులు, విద్యార్థులు, రోగుల భద్రతకు అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు? భద్రత విషయంలో నిర్లక్ష్యం ప్రాణాంతక పరిణామాలకు దారితీయకముందే ఆసుపత్రి యాజమాన్యం స్పందించి, పనిచేయని సీసీ కెమెరాలను వెంటనే మరమ్మతు చేయడంతో పాటు మొత్తం భద్రతా వ్యవస్థపై సమగ్ర సమీక్ష నిర్వహించాలని ప్రజలు, వైద్య వర్గాలు కోరుతున్నాయి.

## డ్రోన్ల ద్వారా సీడ్ బాల్స్ వెదజల్లే కార్యక్రమం ప్రారంభం



**గుంటూరు, 28 జూలై 2026, భారత్ ప్రతినిధి :** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాలతో అడవుల్లో డ్రోన్ల ద్వారా సీడ్ బాల్స్ వెదజల్లే కార్యక్రమం ప్రారంభమైంది. రాష్ట్రంలో తొలిసారిగా డ్రోన్ టెక్నాలజీతో సీడ్ బాల్స్ జారవిడిచే ప్రక్రియకు అటవీశాఖ అధికారులు శ్రీకారం చుట్టారు. అడవులు క్షీణించిన ప్రాంతాల్లో పచ్చదనం పునరుద్ధరణ కోసం ఈ చర్యలు తీసుకుంటున్నారు. రాష్ట్రవ్యాప్తంగా పచ్చదనం పెంపొందించడమే లక్ష్యంగా సీడ్ బాల్స్ తయారు చేసి, వెదజల్లే కార్యక్రమం ప్రారంభించారు. ఈ నేపథ్యంలో గుంటూరు డివిజన్ గుంటూరు రేంజి కొండవీడు రిజర్వు అటవీ ప్రాంతాల్లో విత్తన బంతులు డ్రోన్ల సాయంతో వెదజల్లే ప్రక్రియకు జిల్లా అటవీ అధికారులు శ్రీకారం చుట్టారని జిల్లా అటవీ అధికారి ఎం.హిమ శైలజ తెలిపారు. రాష్ట్రంలో డ్రోన్ టెక్నాలజీతో సీడ్ బాల్స్ వెదజల్లే ప్రక్రియ చేపట్టడం ఇదే తొలిసారి అన్నారు మనుషులు ప్రవేశించలేని దట్టమైన అడవుల్లోనూ సీడ్ బాల్స్ జారవిడిచేందుకు ఈ విధానం ఎంచుకోవడం జరిగిందని వివరించారు. గుంటూరు అటవీ రేంజ్ పరిధిలో మొత్తం 3 లక్షల సీడ్ బాల్స్ తయారు చేసి వాటిని డ్రోన్ సాంకేతికతతో జారవిడుస్తున్నట్లు చెప్పారు. గుంటూరు డివిజన్ గుంటూరు రేంజి పరిధిలో క్షీణించిన అటవీ ప్రాంతాలను గుర్తించి, పునరుద్ధరణ ప్రక్రియ చేపట్టామన్నారు. ఈ కార్యక్రంలో ఫారెస్ట్ రేంజి ఆఫీసర్ డి. పోతురాజు, సిబ్బంది పాల్గొన్నారు.

## హెపటైటిస్-బీతో అప్రమత్తం : ఎమ్మెల్యే నసీర్





**గుంటూరు, 28 జూలై 2026, భారత్ ప్రతినిధి :** ప్రపంచవ్యాప్తంగా సుమారు 30కోట్లకు పైగా ప్రజలు హెపటైటిస్‌బీతో బాధపడుతున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. మంగళవారం స్థానిక జీజీహెచ్ లో కేర్ వెల్ ఆస్పత్రి ఆధ్వర్యంలో హెపటైటిస్ -బీపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ, నిమిషానికి కనీసం ఒక్కరు హెపటైటిస్ సంబంధిత కాలేయ సమస్యలతో మరణిస్తున్నారని తెలిపారు. వ్యాధి సోకిన వారిలో 80నుంచి 90శాతం మందికి తమ శరీరంలో వైరస్ ఉందనే విషయం కూడా తెలియదన్నారు. పుట్టిన వెంటనే శిశువులకు మొదటి డోస్ టీకా ఇవ్వడం ద్వారా వంద శాతం రక్షణ పొందే అవకాశం ఉందని తెలిపారు. స్టెరిలైజ్ చేయని సూదులు, సిరంజీలను ఉపయోగించకూడదన్నారు. గుంటూరు ప్రభుత్వ వైద్యశాలలో హెపటైటిప్-బీకి చికిత్స ఉందన్నారు. పరిశుభ్రమైన తాగు నీరు, ఆకుకూరలు, పోషకాహారం తీసుకోవడం, మద్యం అలవాటుకు దూరంగా ఉండటం ద్వారా కాలేయాన్ని సంరక్షించుకోవచ్చని తెలిపారు. 2030 నాటికి ప్రపంచవ్యాప్తంగా హెపటైటిస్‌ను నిర్మూలించాలనే లక్ష్యమన్నారు.

## నీళ్ల మోటార్ల దొంగల అరెస్ట్ : జిల్లా ఎస్పీ



**గుంటూరు, 28 జూలై 2026, భారత్ ప్రతినిధి :** నీళ్ల మోటార్లు దొంగతనాలకు పాల్పడుతున్న ఆరుగురు దొంగలతో పాటూ వాటిని కొనుగోలు చేసిన ఒక వ్యక్తిని పొన్నూరు రూరల్ పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు. ఎస్పీ వకుల్ జిందల్ మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేసి కేసు వివరాలు వెల్లడించారు. నిందితుల నుంచి రూ.15,33,000 విలువచేసే 85 మోటార్లు, రూ.20,000 విలువ చేసే కాపర్ వైర్,2 కార్లు, ఒక ఆటోను స్వాధీనం చేసుకున్నట్లుచెప్పారు. నిందితులపై 5స్టేషన్లలో కేసులున్నాయన్నారు. ఈ కేసును తెనాలి ఎస్డిపిఓ బి. జనార్ధన్ రావు పర్యవేక్షణలో పొన్నూరు రూరల్ సీఐ పి.కృష్ణయ్య పర్యవేక్షణలో పొన్నూరు రూరల్ ఎస్సై వి.శ్రీహరి, హెడ్ కానిస్టేబుల్ వి. నరేష్, కానిస్టేబుల్ కే.రవి, డి.వెంకట శివయ్య, జి. సుధీర్, హోంగార్డు ఎం. రాజేష్ మరియు సిసి కెమెరాస్ వింగ్ ఏఎస్ఐ రాందాస్ రెడ్డి, టవర్ లోకేషన్ వింగ్ సిహెచ్. రాము బృందంతో కలిసి కేవలం తక్కువ రోజుల్లోనే చేదించారు. వారికి ఎస్పీ అభినందనలు తెలిపి ప్రశంసా పత్రాలు అందించారు.

## టెట్ అభ్యర్థుల కోసం హెల్ప్ డెస్క్ : డీఈవో



**గుంటూరు, 28 జూలై 2026, భారత్ ప్రతినిధి :** ఆంధ్ర ప్రదేశ్ ఉపాధ్యాయ అర్హత పరీక్ష (ఏపీ టెట్ -2026)కి సంబంధించిన అభ్యర్థుల సందేహాల నివృత్తికి తన కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినట్లు డీఈవో షేక్ సలీం భాషా తెలిపారు. ఆగస్టు 5 నుంచి 16 వరకూ టెట్ పరీక్షలు జరగనున్నాయని చెప్పారు. ఉదయం 9.30ని.ల నుంచి మధ్యాహ్నం 12గం.ల వరకు, మధ్యాహ్నం 2.30ని.ల నుంచి సాయంత్రం 5గం.ల వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. జిల్లాలో 5పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు.

# ప్రతిరోజు ఉదయం ఆరు గంటల లోపే హాజరు పూర్తి చెయ్యాలి



**గుంటూరు, 28 జూలై 2026, భారత్ ప్రతినిధి :** పారిశుద్ధ్య కార్మికుల హాజరు నమోదులో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా ఫేస్ రికగ్నైజేషన్ సిస్టం (ఎఫ్ఆర్ఎస్) విధానం ద్వారానే హాజరు నమోదు చేయాలని, ప్రతిరోజూ ఉదయం 6లోపే హాజరు ప్రక్రియ పూర్తిచేయాలని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ ప్రజారోగ్య అధికారులను ఆదేశించారు. మంగళవారం కెవిపి కాలనీ, జాతీయ రహదారి సర్వీస్ రోడ్లు, ఏటుకూరు, వస్త్ర నగర్, తారకరామ నగర్ తదితర ప్రాంతాల్లో జిఎంసి ఖాళీ స్థలాలను పరిశీలించి, వాటి అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్దం చేయాలన్నారు. ఆయా ప్రాంతాల్లో పారిశుధ్య పనులు, కార్మికుల హాజరుపై ప్రజారోగ్య అధికారులకు, డ్రైన్లు, వాకింగ్ ట్రాక్ ల అభివృద్ధిపై ఇంజినీరింగ్ అధికారులకు, మొక్కలు నాటడంపై ఏడిహెచ్ కి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ఆగస్టు 1వ తేదీ నుంచి హాజరును కార్మికుల జీతాలతో అనుసంధానం చేయనున్నందున, ఏ కార్మికుడికి జీతం అందకపోయినా సంబంధిత శానిటరీ ఇన్‌స్పెక్టర్ పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. నగరంలోని ఖాళీ స్థలాలను వెంటనే శుభ్రపరచి పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజారోగ్య అధికారులను ఆదేశించారు. ప్రధాన రహదారుల వెంబడి విస్తృతంగా మొక్కలు నాటేందుకు పిన్ పాయింట్ ప్రోగ్రాం ప్రకారం చర్యలు తీసుకోవాలని ఏడిహెచ్ ని ఆదేశించారు. రోడ్లపై ఉన్న ఆక్రమణలను తొలగించడం, పార్కుల అభివృద్ధికి ప్రతిపాదించిన స్థలాలను గుర్తించి మార్కింగ్ పూర్తి చేయడం పట్టణప్రణాళిక అధికారుల బాధ్యత అనిస్పష్టం చేస్తూ, ఈ పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఏటుకూరు చెరువు వాకింగ్ ట్రాక్‌ను ప్రజలకు మరింత సౌకర్యవంతంగా తీర్చిదిద్దేందుకు ట్రాక్ వెంబడి మొక్కలు నాటడంతో పాటు అవసరమైన మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. గాయత్రి నగర్ ప్రాంతంలో తాగునీటి సమస్యపై స్థానికులు చేసిన ఫిర్యాదులను పరిశీలించిన కమిషనర్, సమస్యకు శాశ్వత పరిష్కారం లభించే వరకు ప్రతిరోజూ తాగునీటి ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలని సంబంధిత ఏఈని ఆదేశించారు. నగరంలో ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్య సేవలు, తాగునీటి సరఫరా, హరిత వాతావరణం, మౌలిక సదుపాయాల కల్పనలో అధికారులు సమన్వయంతో పనిచేసి పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఈ పర్యటనలో డిప్యూటీ కమిషనర్ బి.శ్రీనివాసరావు, ఎస్ఈ సుందరామిరెడ్డి, డిసిపి సూరజ్ కుమార్, ఈఈ వేణుగోపాల్, డిఈఈ సతీష్ కుమార్, ఎంహెచ్ఓ డాక్టర్ సురేష్, ఎస్ఎస్ లు రాజేష్, అయూబ్ ఖాన్, పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## రోడ్ల పై చెత్త వేసే వారికి అపరాధ రుసుము విధించాలి

### నగర కమిషనర్ కే. మయూర్ అశోక్




**గుంటూరు, 28 జూలై 2026, భారత్ ప్రతినిధి :** నగరంలో డోర్ టు డోర్ చెత్త సేకరణ నూరు శాతం జరగాలని, రోడ్ల పై చెత్త వేసే వారికి అప రాధ రుసుము విధించాలని నగర కమిషనర్ కే.మయూర్ అశోక్ శానిటరీ ఇన్స్పెక్టర్లను ఆదేశించారు. మంగళవారం నగర పాలక సంస్థ కౌన్సిల్ సమా వేశ మందిరంలో పబ్లిక్ హెల్త్ సెక్షన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, నగరంలో గార్బేజ్ పాయింట్లు ఉండకూడదని, ప్రజలు రోడ్లపై మరియు సైడు కాడువల్లో చెత్త వేయకుండా చూడాలని, ఎవ్వరైనా చెత్తను రోడ్లపై వేస్తే వారికి అపరాధ రుసుము విధించాలని ఆదేశించారు. నగరం లో ఆగష్టు నుండి సింగల్ యూజ్ ప్లాస్టిక్ ను పూర్తిగా నిషే దిస్తున్నామని, సింగల్ యూజ్ ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే అనర్థాలు ప్రజలకు వివరించి, వారికి అవగాహన కార్యమా లు నిర్వహించాలన్నారు. ప్లాస్టిక్ వాడకం నిషేధాన్ని చాలా సీరియస్‌గా తీసుకోవాలని, త్వరలోనే దీని పై స్పెషల్ టాస్క్ ఫోర్క్ ఏర్పాటు చేస్తామని, నిర్దేశిత తేదీ తరువాత సింగల్ యూజ్ ప్లాస్టిక్ వాడే వారికి అపరాధ రుసుములు విస్తామని తెలియచేశారు. అలాగే ప్రధాన డ్రైన్లలోని సిల్ట్ ను తీసిన తరువాత వెంటనే సదరు ప్రాంతం నుండి సిల్ట్‌ను తొలగించేలా చర్యలు తీసుకోవాల ని ఆదేశించారు.

## జిజిహెచ్ లో నాలుగు షాపులకు నోటీసులు



**గుంటూరు, 28 జూలై 2026, భారత్ ప్రతినిధి :** గుంటూరు జిజిహెచ్ లో ఫుడ్ సేఫ్టీ ఇన్స్పెక్టర్ నరసింహుడు, జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు హరిబాబు, నాగేశ్వరరావు మంగళవారం నాలుగు షాపులను తనిఖీ చేశారు. లైసెన్స్ లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా ప్యాకేజ్డ్ వస్తువులు విక్రయిస్తున్నట్లు గుర్తించి నోటీసులు జారీ చేశారు. టీ పొడి నమూనాలను పరీక్షల నిమిత్తం ల్యాబ్ కు పంపారు. అనుమతి లేకుండా వ్యాపారం చేస్తే రూ.10 లక్షల వరకు జరిమానా విధిస్తామని వారు హెచ్చరించారు.

# కొత్తవలస రెవెన్యూ సర్వేనెంబర్ 165 గల ప్రభుత్వ భూములు కబ్జా

**కొత్తవలస, 28 జూలై 2026, భారత్ ప్రతినిధి :** విజయనగరం జిల్లా కొత్తవలసమండలంలోని ప్రభుత్వ భూములను కొందరు బడాబాబులు సొంత భూములా కబ్జా చేసి ప్లాట్లుగా విభజించి వ్యాపారాలు సాగిస్తూ కోట్లాది రూపాయలు సంపాదిస్తున్నారు. ప్రభుత్వ భూములు అమ్మిన సొమ్ముతో కార్లు, బైకులు, విలాసవంతమైన భవనాలను నిర్మించుకొని సమాజంలో విలాసవంతమైన జీవితాలను గడుపుతున్నారు. గజము స్థలములేని నిరుపేదలు రెవెన్యూ అధికారుల చుట్టూ తిరుగుచు మా భార్య పిల్లలు తలదాచుకోవడానికి ఇంటి స్థలం కేటాయించమని వేడుకుంటున్న వీరికి రెవెన్యూ అధికారులు మాటలతో సరి పెడుతున్నారు. కానీ అక్రమంగా ప్రభుత్వ భూమి ఆక్రమించి ప్లాట్లుగా విభజించి అమ్ముకున్న వారిపై సంబంధిత అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం వల్ల ప్రజల్లో రెవెన్యూ వ్యవస్థపై అనేకమైన అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ కబ్జాలలో రెవెన్యూ వారికి వాటాల అందినట్లు ప్రజలు అంటున్నారు. దీనిపై స్థానిక తాసిల్దార్ ను వివరణ కోరుటకు మీడియా ప్రతినిధులు తాసిల్దార్ ఆఫీస్ కు వెళ్ళగా అధికారులంతా ఆగస్టు 1న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవానికి వస్తున్నందున అధికారులకు అక్కడ డ్యూటీ వేసినట్లు తెలియ వచ్చింది. దీనిపై తాసిల్దార్ వివరణ తీసుకొని సదరు సర్వే నెంబరు లో అవకతవకలపై లోతుగా విచారణ జరిపిన తదుపరి కబ్జాదారుల వివరాలను సేకరించి వారిపై కఠినమైన చర్యలు తీసుకోమని ప్రజలు కోరుతున్నారు. వీరి నుండి భూమి రికవరీ చేసి నిరుపేదలైన ఇల్లు లేని వారికి సదరు స్థలాన్ని మంజూరు చేయాలని కోరుచున్నారు.



## నియోజకవర్గస్థాయి ఆటలు పోటీలకు 95 మంది ఎంపిక



**చెరుకుపల్లి, 28 జూలై 2026, భారత్ ప్రతినిధి :** శాప్ మరియు విద్యాశాఖ ఆధ్వర్యంలో మంగళవారం గుల్లపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో నియోజకవర్గ స్థాయి ఆటల పోటీలు ఘనంగా ప్రారంభించారు. కోకో, కబాడీ, హాకీ, ఆశ్చరీ, బాస్కెట్బాల్, బాక్సింగ్ విభాగాల్లో నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన ఈ పోటీలను మండల విద్యాశాఖ అధికారులు నవీన్ కుమార్, లాజర్లు ప్రారంభించారు. పోటీల్లో గుల్లపల్లి, కావూరు ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కవిత, వనజ పర్యవేక్షించారు. 470 మంది పాల్గొనగా వీరి నుండి 95 మంది నియోజవర్గ స్థాయికి ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల పిటి లు, పీఈటీలు పాల్గొన్నారు.

## ఇంటింటికి తెలుగుదేశం పార్టీ



**చెరుకుపల్లి, 28 జూలై 2026, భారత్ ప్రతినిధి :** గత రెండు సంవత్సరాలుగా కూటం ప్రభుత్వం రాష్ట్రంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రజా సంక్షేమ పథకాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించే కార్యాచరణ పై మంగళవారం మండల కేంద్రమైన చెరుకుపల్లిలో పార్టీ నాయకులు సమావేశం నిర్వహించారు. సమావేశానికి మండలపార్టీ అధ్యక్షుడు తాత ఏడుకొండలు అధ్యక్షత వహించి ఇంటింటికి కూటమి ప్రభుత్వ పథకాలను వివరించాలని కార్యకర్తలకు, ప్రజలకు భరోసా కల్పించాల్సిన ఆవశ్యకత ఉందని ఆయన అన్నారు. అదేవిధంగా కార్యచరణ ఏ విధంగా ముందుకు తీసుకు వెళ్లాలి ఏ గ్రామాల్లో ఏ రోజు కా రోజు ఏ విధంగా నిర్వహించాలని విషయంపై పార్టీ సీనియర్ నాయకుడు రాధా కృష్ణ మూర్తి దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు దీవి రాంబాబు, పార్టీ మండల కార్యదర్శి డివి శ్రీనివాసరావు, మల్లాది రామకృష్ణ,పూషడుపు కుమారస్వామి, సొంటి సుబ్బయ్య, నాగల పున్నారావు, ఉప్పాల సాంబశివ రావు, గాదె సాంబశివరావు, దుర్గా రెడ్డి పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## డీఎస్సీ మరియు నీట్ పేపరు అక్రమాలుకు మద్దతుగా తరలి వెళ్లిన వైసిపి పార్టీ శ్రేణులు



**చెరుకుపల్లి, 28 జూలై 2026, భారత్ ప్రతినిధి :** డీఎస్సీ మరియు నీట్ పేపరు అక్రమాలపై వైసిపి నియోజకవర్గ కన్వీనర్ పీటర్ నాగమోహన్ కృష్ణచేపట్టినర్యాలీకి మండలంలోని పార్టీ శ్రేణులు మంగళవారం మద్దతుగా తరలి వెళ్లారు. రేపల్లె నుండి చలో బాపట్ల తెలుగు మేరకు చెరుకుపల్లి మండలంలోని పార్టీ కార్యాలయంలో కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ర్యాలీలో భాగస్వాములు అయ్యారు. కార్యక్రమంలో మనలను వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కాకినాడ రూరల్‌లో ఉత్సాహంగా ఇంటింటికి తెలుగుదేశం : నులుకుర్తి



**కాకినాడ బ్యూరో, 28 జూలై 2026, భారత్ ప్రతినిధి :** కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజ ల్లోకి తీసుకెళ్లడంతో పాటు వారి సమస్యలను నేరుగా తెలుసు కునేందుకు తెలుగుదేశం పార్టీ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'ఇంటిం టికి తెలుగుదేశం' కార్యక్రమం కాకినాడ రూరల్ నియోజకవర్గంలో జోరుగా సాగుతోంది. మంగళవారం పెనుమర్తి గ్రామంలో మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి, సత్యనారాయణ మూర్తి దంపతుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు, కూటమి నాయకులు, స్థానిక నేతలతో కలిసి కాకినాడ రూరల్ మాజీ జడ్పీటీసీ నులుకుర్తి వెంకటేశ్వరరావు ప్రతి ఇంటికీ తిరుగుతూ ప్రజల అభిప్రాయాలను అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా నులుకుర్తి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పనితీరును ప్రతి కుటుంబానికి చేరవేయడమే కాకుండా, ప్రజల కష్టసుఖాలను ప్రత్యక్షంగా తెలుసుకునే అవకాశం లభిస్తోందన్నారు. గ్రామీణులు తెలిపిన సమస్యలు, ఇచ్చే సూచనలను ప్రభుత్వందృష్టికి తీసుకెళ్లి, వాటిపరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ పర్యటనలో మాజీ ఏఎంసీ ఛైర్మన్ కర్రి వెంకట్రాజు, పార్టీ గ్రామ అధ్యక్షుడు పెంకె వీరబాబు, క్లస్టర్ కన్వీనర్లు, కూటమి నాయకులు, టీడీపీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆగస్టు 1న కిర్లంపూడిలో ముద్రగడ పద్మనాభం సంతాప సభ




**కాకినాడ బ్యూరో, 28 జూలై 2026, భారత్ ప్రతినిధి :** జగ్గంపేట మండలం లోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జగ్గంపేట నియోజకవర్గ ఇన్ చార్జి, మాజీ మంత్రి తోట నరసింహం మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి, మాజీ పార్ల మెంట్ సభ్యుడు, ఉద్యమ స్ఫూర్తి ప్రదా త ముద్రగడ పద్మనాభం ఈ నెల 14న కన్నుమూయడం రాష్ట్రానికి తీరని లోటని అన్నారు. ఆయనకు నివాళిగా అభిమానులు, ఆత్మీయులు, స్నేహితులు, వివిధ వర్గాల ప్రజల ఆధ్వర్యంలో ఆగస్టు 1వ తేదీన (శనివారం) కిర్లంపూడిలోని ముద్రగడ పద్మనాభం స్వగృహం సమీపంలో భారీ సంతాప సభ నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ముద్రగడ పద్మనాభం మరణానంతరం రాజకీయాలకు అతీతంగా వివిధ పార్టీలకు చెందిన నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, అభిమానులు ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలియజేశారని తోట నరసింహం పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌తో పాటు తెలంగాణ రాష్ట్రం నుంచి కూడా పలువురు ప్రముఖులు వచ్చి ఆయనకు నివాళులర్పించడం ఆయన ప్రజాదరణకు నిదర్శనమని అన్నారు. ముద్రగడ పద్మనాభంతో అనుబంధం ఉన్న ప్రతి ఒక్కరూ, అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో ఆగస్టు 1న జరిగే సంతాప సభకు హాజరై ఆయనకు ఘనంగా నివాళులర్పించాలని తోట నరసింహం పిలుపునిచ్చారు.

# బీజేపి ఆంధ్రప్రదేశ మైనారిటీ మోర్చా రాష్ట్ర సోషల్ మీడియా కో-కన్వీనర్‌గా నవాబ్ షేక్

### సర్దార్ హుస్సేన్ బాధ్యతల స్వీకరణ

**కాకినాడ బ్యూరో, 28 జూలై 2026, భారత్ ప్రతినిధి :** భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కేంద్ర కార్యాలయం, విజయవాడలో జరిగిన కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పి.వి.ఎన్. మాధవ్ చేతుల మీదుగా, ఆంధ్రప్రదేశ్ బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ బాషా ఆధ్వర్యంలో నవాబ్ షేక్ సర్దార్ హుస్సేన్ అధికారికంగా భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ మైనారిటీ మోర్చా రాష్ట్ర సోషల్ మీడియా కో-కన్వీనర్గా బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర స్థాయి బాధ్యతలు స్వీకరించిన అనంతరం కాకినాడ నుండి వేలాది మంది ప్రజలు, భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి ఘన స్వాగత ర్యాలీ నిర్వహించారు. ఈ భారీర్యాలీ ఆయన జన్మగ్రామమైన పెద్దాడ మీదుగా కొనసాగింది. అక్కడ తన తల్లి మరియు అత్తగారి ఆశీర్వాదాలు తీసుకున్నారు.అనంతరం ర్యాలీ ఆయన స్వగ్రామమైన రాజుపాలెం చేరుకోగా, గ్రామ ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. వేలాది మంది ప్రజలు పాల్గొన్న ఈ భారీ ర్యాలీ ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా



కొనసాగింది. అనంతరం రాజుపాలెంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నవాబ్ షేక్ సర్దార్ హుస్సేన్ మీడియా ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ మైనారిటీ మోర్చా రాష్ట్ర సోషల్ మీడియా కో-కన్వీనర్‌గా తనకు అప్పగించిన బాధ్యతలను పూర్తి నిబద్ధతతో నిర్వహిస్తానని తెలిపారు. పార్టీ సిద్ధాంతాలు, కేంద్ర ప్రభుత్వ ప్రజా సంక్షేమ కార్యక్రమాలను సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంతో పాటు, మైనారిటీ వర్గాల్లో పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేస్తానని పేర్కొన్నారు. రాష్ట్ర నాయకత్వం తనపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. అనంతరం మీడియా ప్రతినిధులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. తదనంతరం ఏర్పాటు చేసిన భారీ విందు కార్యక్రమంలో పాల్గొని, హాజరైన ప్రతి ఒక్కరిని నవాబ్ షేక్ సర్దార్ హుస్సేన్ స్వయంగా కలిసి వారి అభిమానానికి, ఆశీర్వాదాలకు, మద్దతుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి రాష్ట్ర స్థాయి బాధ్యతలు అప్పగించిన భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకత్వానికి, రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్. మాధవ్, ఆంధ్రప్రదేశ్ బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ బాషా కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ ఆశయాల సాధనకు ప్రతి కార్యకర్తతో కలిసి సమన్వయంతో పనిచేస్తూ, రాష్ట్రవ్యాప్తంగా మైనారిటీ మోర్చాను మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు, మైనారిటీ మోర్చా నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు మరియు వేలాది మంది ప్రజలు పాల్గొని నవాబ్ షేక్ సర్దార్ హుస్సేన్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఆంధ్రప్రదేశ్ పురావస్తు శాఖ ఇన్‌చార్జి కమిషనర్ పీటా సురేష్‌కు డాక్టరేట్ ప్రదానం

**చెరుకుపల్లి, 28 జూలై 2026, భారత్ ప్రతినిధి :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, పురావస్తు మరియు మ్యూజియంల శాఖ ఇన్‌చార్జి కమిషనర్ పీటా సురేష్ కు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పురాతన చరిత్ర మరియు పురావస్తు శాస్త్రం విభాగం డాక్టరేట్ (Ph.D.) పట్టాను ప్రదానం చేసింది. ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా--గోదావరి లోయలో తవ్వకాలు జరిగిన బృహత్‌శిలాయుగ (Megalithic) స్థలాలు" అనే అంశంపై ఆయన విస్తృత పరిశోధన నిర్వహించి డాక్టరేట్‌ను పొందారు. ఈ పరిశోధనను ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొఫెసర్ డా. ఎస్. మురళీ మోహన్ పర్యవేక్షణలో విజయవంతంగా పూర్తి చేశారు. పురావస్తు పరిశోధన రంగంలో ఈ డాక్టరేట్ ఒక విశిష్టమైన మైలురాయిగా నిలవడంతో పాటు, ఆంధ్రప్రదేశ్‌లోని బృహత్‌శిలాయుగ సంస్కృతి, పురావస్తు వారసత్వంపై మరింత శాస్త్రీయ అవగాహన పెంపొందించేందుకు ఈ పరిశోధన దోహదపడుతుందని పిటా సురేష్ తెలిపారు. పీటా సురేష్ పురావస్తు శాఖలో



విధులు నిర్వహిస్తూ అనేక పురావస్తు పరిశోధనలు చేపట్టడమే కాకుండా, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పలు పరిశోధన పత్రాలను సమర్పించారు. విధి నిర్వహణలో భాగంగా రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో పురావస్తు సర్వేలు నిర్వహించి, విలువైన నివేదికలను ప్రభుత్వానికి సమర్పించారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా పోలవరం రైట్ బ్యాంక్ మరియు లెఫ్ట్ బ్యాంక్ ప్రాంతాల్లో విస్తృత పురావస్తు సర్వేలను నిర్వహించారు. ఈ సర్వేలలో వెలుగులోకి వచ్చిన ప్రాచీన బృహత్‌శిలాయుగ మానవ సమాధులపై 2017--2018 సంవత్సరాల్లో శాస్త్రీయ తవ్వకాలు చేపట్టారు. మిగిలిన సమాధుల తవ్వకాలను ఈ ఏడాది అక్టోబర్ నెల నుండి ప్రారంభించనున్నట్లు తెలిపారు.పీటా సురేష్ సాధించిన ఈ డాక్టరేట్ పురావస్తు పరిశోధన రంగంలో ఆయన నిబద్ధత, సేవాభావం, శాస్త్రీయ దృక్పథానికి నిదర్శనంగా నిలుస్తుందని సహచరులు, పరిశోధకులు మరియు పురావస్తు రంగ ప్రముఖులు అభినందనలు తెలియజేస్తున్నారు.

# మెగా డీఎస్సీపై దగా మాటలు ఆపండి : ఎమ్మెల్యే నసీర్

**గుంటూరు, 28 జూలై 2026, భారత్ ప్రతినిధి :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ ద్వారా నిరుద్యోగ యువత కలలు సాకారం చేశామని, దీనిపై ఇప్పటికైనా వైసీపీ దగా మాటలు ఆపాలని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనార్టీస్ కమిటీ చైర్మన్ నసీర్ హితవు పలికారు. మంగళవారం స్థానిక రామిరెడ్డినగర్ లో "మన ఇంటికి మన నసీర్"కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తమప్రాంతానికి వచ్చిన ఎమ్మెల్యే నసీర్ కు స్థానిక ప్రజలు ఘన స్వాగతం పలికారు. తొలుత మహిళలు హారతులు ఇస్తూ తమ ప్రియతమ నేతకు పట్టం కట్టారు. ఎన్నికల సమయం కానప్పటికీ తాము ప్రజల వద్దకు ధైర్యంగా వెళుతున్నామంటే తమ ప్రభుత్వంలో అందించిన సంక్షేమ, అభివృద్ధి కారణమని ఎమ్మెల్యే నసీర్ తెలిపారు. రామిరెడ్డి తోటలో ప్రతి గుమ్మానికి వెళ్లి కుటుంబ సభ్యులతో ఎమ్మెల్యే నసీర్ మాట్లాడారు. ప్రభుత్వం ద్వారా అందుతున్న ఫలాల గురించి చర్చించారు. మంచినీటి సరఫరా, రోడ్లు, శానిటేషన్ వంటి మౌలిక వసతులపై ఆరా తీశారు. వ్యక్తిగతంగా ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం



ఏ విధమైన సహకారం అందిస్తే బాగుంటుందనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఏ సమస్య వచ్చినా తానుఅందుబాటులో ఉంటానని భరోసా కల్పించారు. వైసీపీ ప్రభుత్వంలో డీఎస్సీ పేరిట నిరుద్యోగులను వంచన చేశారని విమర్శించారు. ప్రజలు ఛీకొట్టినా వైసీపీ నేతలకు బుద్ధి రాలేదన్నారు. రెండేళ్ల కాలంలో రాష్ట్రంలో అభివృద్ధి పనులు శరవేగంగా సాగాయని తెలిపారు. సూపర్ సిక్స్‌తో చెప్పింది చెప్పినట్లు చేశామన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రానికి వచ్చిన చెప్పు ల ఫ్యాక్టరీ లను సైతం తరిమికొట్టా రని, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ ఆధ్వర్యంలో పెటుబడుల వరద పారించారని తెలిపారు. ఇప్పటికే గూగుల్, క్వాం టమ్ వంటి పెద్ద పెద్ద సంస్థలు ఆంధ్రప్రదేశ్ కు తరలివచ్చాయని, లక్షలకోట్ల పెట్టుబడులతో పారిశ్రామికవేత్తలు క్యూకట్టారని చెప్పారు. యువత ఉద్యోగాల వారధిగా ఆంధ్రప్రదేశ్ కనిపి స్తోందన్నారు. రాష్ట్రంలో అభివృద్ధిని అడ్డుకునేందుకు మాత్ర మే గొడ్డలి పార్టీ ఉందని, ఈ విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఇప్పటికే ప్రజలకు సంతృప్తికరమైన పాలన అందిం చామని, ఇంకా ఏమి చేయగలమో తెలుసుకునేందుకు ఈ కార్యక్రమాన్ని ఉపయోగించుకుంటున్నామని తెలిపారు. గుంటూరు నగరంలో పారిశ్రామిక ప్రాంతమైన ఆటోనగర్ అభివృద్ధికి ముందడుగు వేశామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. మంగళవారం స్థానిక ఆటోనగర్ లో రూ.1.25 కోట్లతో జీసీబీ, సీసీ రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే నసీర్ శంకుస్థాపన చేశారు. ఏపీఐఐసీ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ పనులు వేగవంతంగా పూర్తి చేస్తామన్నారు. కార్మి కులు అధికంగా ఉంటే ఆటోనగర్ లో అన్న క్యాంటీన్ ఏర్పా టుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ ప్రాంతంలో మంచినీటి పైపు లైన్ల కనెక్షన్లకు రుసుము తగ్గించేందుకు ప్రయత్నించామని చెప్పారు.

# క్షమించండి సిగ్గుతో తల దించుకుంటున్నా..

## నేరెళ్ల దాష్టీకం జరిగినప్పుడు అధికారంలో ఉన్న కుటుంబ సభ్యురాలిగా క్షమాపణ అడుగుతున్నా

### బాధిత కుటుంబాలకు రూ.కోటి పరిహారం ఇవ్వాలి

### తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

**సిరిసిల్ల, జూలై 28 :** 'ఇసుక అక్రమ రవాణాను అడ్డుకున్నందుకు నేరెళ్లలో జరిగిన దాష్టీకం.. తెలంగాణ సమాజం సిగ్గుతో తలదించుకో వాల్సిన సంఘటన.. అప్పుడు పాలించిన కుటుంబం లోని సభ్యురాలిగా సిగ్గుతో తల దించుకుంటూ క్షమా పణ అడుగుతున్నా' అని తెలంగాణ రక్షణ సేన అధ్య క్షురాలు కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. సర్కారు మెడలు వంచి నేరెళ్ల బాధితులకు న్యాయం చేస్తామ న్నారు. తమ ప్రభుత్వం వచ్చాక ఇలాంటి సంఘట నలు జరగబోవని హామీ ఇచ్చారు. రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం నేరెళ్లలో 2017లో ఇసుక లారీ ఢీకొని భూమయ్య అనే వ్యక్తి చనిపోగా, గ్రామ స్తులు ఆ లారీని తగలబెట్టారు. ఈ మేరకు పోలీ సులు 8 మందిని అరెస్టు చేసి, చిత్రహింసలకు గురి చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. బాధితుల్లో ఒకరైన గంధం గోపాల్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆ కుటుంబాన్ని మంగళవారం కవిత పరా మర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు బాధలో ఉంటే ఆదుకోని ప్రభుత్వాలు ఎందు కని ప్రశ్నించారు. నేరెళ్ల ఘటనకు కారణమైన పోలీ సులు, బడాబాబులకు ఎందుకు శిక్షలు పడలేదని రేవంత్రెడ్డి, బండి సంజయ్, కేటీఆర్ను నిలదీశారు. బాధితులకు న్యాయం జరిగే వరకూ పోరాడతామని భరోసా ఇచ్చారు. ఎస్సీ కమిషన్ రిపోర్టును తీసుకొ స్తామని, అవసరమైతే సీఎంవో, అసెంబ్లీ ఎదుట బైఠాయించి నేరెళ్ల బాధితులకు న్యాయం చేస్తామ న్నారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం రూ.కోటి పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. నేరెళ్ల బాధి తుల మీద దాష్టీకానికి పాల్పడిన ఎస్పీపై చర్యలు తీసుకోవాలని మానవ హక్కుల కమిషన్ చెప్పిందని, ఒక ఎస్సైని బలి చేసి.. మిగతా వాళ్లను వదిలిపెట్టేశా రని ఆరోపించారు. నేరెళ్ల బాధితుల పేరు చెప్పుకొని ఓట్లు వేయించుకున్న రేవంత్రెడ్డి.. ఆ తర్వాత పట్టిం చుకోలేదని ధ్వజమెత్తారు. అప్పటి స్పీకర్ మీరా కుమార్ను తీసుకొచ్చి బాధితులకు హామీలు ఇచ్చిన పొన్నం ప్రభాకర్, భట్టి, అడ్లూరి లక్ష్మణ్.. ఇప్పుడు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. నేరెళ్ల బాధితులకు జరిగిన అవమానంపై పోరాటం చేయాల్సిందేనని, అన్ని పార్టీలు బాధిత కుటుంబాలను ఆదుకోవాల న్నారు. ఎమ్మెల్యే కేటీఆర్ సైతం బాధిత కుటుంబా లకు అండగా ఉండాలని, వాళ్ల పిల్లల చదువుల ఖర్చు భరించాలని కోరారు.

# హైదరాబాద్‌లో ఫేక్ కాల్ సెంటర్ స్కామ్

### కోట్ల రూపాయాల సైబర్ మోసం.. కీలక నిందితుడిని అరెస్ట్ చేసిన ఈడి

**హైదరాబాద్,జూలై28 :** హైదరాబాద్ కేంద్రంగా నడిచిన అంతర్జాతీయ ఫేక్ కాల్ సెంటర్ స్కామ్‌లో కీలక నిందితుడిని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు అరెస్ట్ చేశారు. ప్రధాన సూత్రధారి వికాస్ కుమార్ నిమార్ అలియాస్ మిస్టీ.. అమెరికా పౌరులను లక్ష్యంగా చేసుకుని కోట్ల రూపాయల సైబర్ మోసానికి పాల్పడ్డాడు. దీంతో వికాస్‌ను ఈడీ అధికారులు అదుపులోకి తీసుకుని వైద్య పరీక్షల నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఫేక్ కాల్ సెంటర్‌కు సంబంధించి మాదాపూర్ పోలీసులు నమోదు చేసిన కేసు ఆధారంగా మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద ఈడీ అధికారులు దర్యాప్తు చేపట్టారు. ఇంటర్‌పోల్ ద్వారా అమెరికా ఎంబసీ అందించిన సమాచారంతో సీబీఐ గతంలోనే కేసు నమోదు చేసింది. 2023లో ఈసీఐఆర్ నమోదు చేసి మనీలాండరింగ్ కోణంలో ఈడీ అధికారులు దర్యాప్తు ప్రారంభించారు. హైదరాబాద్, విశాఖపట్నం, లఖ్‌నవూతో పాటు పలు నగరాల్లో నకిలీ కాల్ సెంటర్లను వికాస్ నిర్వహించాడు. ఈ ముఠా.. టెక్నికల్ సపోర్ట్ పేరుతో విదేశీయులను నమ్మించి భారీ మొత్తంలో డబ్బు కాజేసింది. ప్రభుత్వ సంస్థలు, ప్రముఖ ప్రైవేట్ కంపెనీల అధికారులమంటూ బాధితులకు ఫోన్ కాల్స్ చేసి నిందితుడు బెదిరింపులకు పాల్పడినట్లు విచారణలో బయటపడింది. వికాస్.. కంప్యూటర్ వైరస్‌లు, బ్యాంక్ ఖాతా సమస్యలు, సెక్యూరిటీ అలర్ట్‌ల పేరుతో అమెరికన్లను భయపెట్టి డబ్బు వసూలు చేశాడని.. గిఫ్ట్ కార్డులు, డిజిటల్ పేమెంట్ల రూపంలోనూ బాధితుల నుంచి నగదు సేకరించినట్లు దర్యాప్తులో తేలింది.

సేకరించిన డబ్బును క్రిప÷-టోకరెన్సీగా మార్చి ఆధారాలు లేకుండా ప్రయత్నించినట్లు ఈడీ అధికారులు గుర్తించారు. క్రిప÷-టో ఆస్తులను ఎక్స్ఛేంజ్‌లు, హవాలా తరహా నగదు సెటిల్‌మెంట్ నెట్‌వర్క్‌లు, బ్యాంకింగ్ మార్గాల ద్వారా భారత కరెన్సీగా మార్చినట్లు విచారణలో బయటపడింది. వీసీ సొల్యూషన్స్ పేరుతో కంపెనీ ఏర్పాటు చేసి మోసపూరిత డబ్బును చట్టబద్ధ ఆదాయంగా చూపించే ప్రయత్నం చేసినట్లు అధికారులు తెలిపారు. వీసీ సొల్యూషన్స్ బ్యాంక్ ఖాతాల్లో భారీ నగదు డిపాజిట్లు, అనుమానాస్పద క్రెడిట్ లావాదేవీలను గుర్తించారు. ÷ాల్ సెంటర్ ద్వారానే ఆదాయం వచ్చినట్లు విచారణలో నిమార్ అంగీకరించినట్లు ఈడీ అధికారులు వెల్లడించారు. అయితే ఈ డబ్బును ఆదాయపు పన్ను రిటర్న్‌లో కిరాణా వ్యాపారం, ఇతర వ్యాపారాల ఆదాయంగా వికాస్ చూపించాడని తెలిపారు. 2023లో ఈసీఐఆర్ నమోదు చేసి మనీలాండరింగ్ కోణంలో ఈడీ అధికారులు దర్యాప్తు ప్రారంభించారు. ఈ కేసులో మరికొందరి పాత్ర, నిధుల ప్రవాహం, క్రిప్టో లావాదేవీలపై దర్యాప్తు కొనసాగుతోంది.

# రైతుకు సాంకేతికత చేరవేయడమే లక్ష్యం

### వందఎపిసోడ్లు పూర్తి చేసుకున్నరైతునేస్తం

### వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు




**హైదరాబాద్,జూలై28 :** రైతు చెంతకు నూతన సాంకేతికతే 'రైతునేస్తం' లక్ష్యమని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం రైతునేస్తం 100వ ఎపిసోడ్‌ను ప్రభుత్వం ఘనంగా నిర్వహించింది. సచివాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి పాల్గొని ప్రసంగించారు. రైతు – శాస్త్రవేత్త – అధికారుల అనుసంధానానికి దేశంలోనే తొలి డిజిటల్ వేదిక రైతునేస్తమని అన్నారు. 2024 మార్చి 6న ప్రారంభమైన రైతునేస్తం.. నేడు 100 ఎపిసోడ్లు పూర్తి చేసుకుందని తెలిపారు. ఇప్పటివరకు 27.30 లక్షల మందికి పైగా రైతులకు ప్రయోజనం చేకూరినట్లు వెల్లడించారు. ప్రతి మంగళవారం రైతుల ప్రశ్నలకు ప్రత్యక్షంగా శాస్త్రవేత్తలు సమాధానాలు ఇస్తున్నారని మంత్రి తెలిపారు. ఎల్-నినో సవాళ్లను ఎదుర్కోవడంలో రైతునేస్తం కీలక పాత్ర పోషిస్తుందన్నారు. అధిక నీరు అవసరమయ్యే వరి సాగుపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆయిల్ పామ్, ఉద్యాన, తక్కువ నీటితో సాగయ్యే పంటలపై దృష్టి సారించాలన్నారు. జులైలో 27 శాతం వర్షపాతం లోటు నమోదైందని వెల్లడించారు. ఆగస్టు 10 ప్రాంతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందన్నారు. భూగర్భ జలాల సమాచారాన్ని రైతులకు ఎప్పటికప్పుడు అందించాలని అధికారులను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. రైతునేస్తం కార్యక్రమంలో భాగంగా వివిధ జిల్లాలకు చెందిన ఆదర్శ రైతులను మంత్రి సన్మానించారు.

# హైడ్రా పేరుతో బ్లాక్‌మెయిల్

- ముఖ్యమంత్రి చేతిలో అది ఎక్స్‌టార్షన్ సాధనంగా మారింది
- గతంలో ఆర్టీఐని అడ్డంపెట్టుకొని బతికినోడు రేవంత్‌రెడ్డి
- అనుముల బ్రదర్స్ కబ్జాల జోలికి హైడ్రా ఎందుకెళ్లదు?
- హైకోర్టు వ్యాఖ్యల తర్వాతా సర్కార్ వైఖరిలో మార్పు లేదు
- బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే హైడ్రాను ఎత్తి పడేస్తం!
- నీట్ లీక్ ట్రిగ్గర్.. యువత అసంతృప్తిని కేంద్రం గుర్తించాలి
- డీలిమిటేషన్‌లో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగొద్దు
- ఢిల్లీలో మీడియాతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- పెండింగ్ ప్రాజెక్టులపై కేంద్రమంత్రికి బీఆర్ఎస్ వినతిపత్రం



**హైదరాబాద్, జూలై 28 :** తెలంగాణలో హైడ్రా పేరుతో బ్లాక్‌మెయిల్, బెదిరింపులు, అక్రమ వసూళ్లు కొనసాగుతున్నాయని బీఆర్ఎస్ వరింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హైడ్రాను రాజకీయ ప్రత్యర్థులను లక్ష్యంగా చేసుకునే సాధనంగా మార్చుకున్నారని విమర్శించారు. హైడ్రా వ్యవహారంపై తెలంగాణ హైకోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసి 24 గంటలు గడిచినా ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోలేదని మండిపడ్డారు. హైడ్రా పేరుతో బెదిరింపు రాజకీయాలు సాగుతున్నాయని, దీని వెనుక భారీ అవినీతి ఉన్నదని విమర్శించారు. చట్టం అందరికీ సమానమైతే అధికార పార్టీకి చెందిన మంత్రులు, ప్రజాప్రతినిధుల అక్రమ నిర్మాణాలపై కూడా చర్యలు తీసుకోవాలని, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, వివేక్, ఎమ్మెల్యే పట్నం మహేందర్‌రెడ్డి, కేవీపీ రామచంద్రరావు, అనుముల తిరుపతిరెడ్డికి సంబంధించి ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ పరిధిలో ఉన్న నిర్మాణాలపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఢిల్లీ పర్యటన సందర్భంగా మంగళవారం మీడియాతో మాట్లాడిన ఆయన, మీడియా ప్రతినిధులు అడిగిన పలు ప్రశ్నలకు సవివరంగా సమాధానాలిచ్చారు. ఢిల్లీలో యువత ఆందోళనలు, పరీక్షల సంసరణలు, డీలిమిటేషన్, తెలంగాణ అభివృద్ధి వంటి పలు అంశాలపై కూడా తన అభిప్రాయాలను ఖుల్లంఖుల్లా వెల్లడించారు.

### అనుముల ఇంటికి హైడ్రా ఎందుకు వెళ్లదు?

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కుటుంబసభ్యులు, మంత్రులకు చెందిన విల్లాలు, నివాసాలు, ఫామ్‌హౌస్‌లు చెరువులు, ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్నా ఎందుకు హైడ్రా అక్కడికి వెళ్లడం లేదని కేటీఆర్ ప్రశ్నించారు. ఈ నిర్మాణాలపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని, ఎంపిక చేసిన వారిపైనే చర్యలు తీసుకోవడం న్యాయం కాదని చెప్పారు. అన్ని అక్రమ నిర్మాణాలపైనా హైడ్రా చర్యలు తీసుకుంటేనే చట్టంపై ప్రజలకు నమ్మకం కలుగుతుందని తెలిపారు. ప్రస్తుతం పేదల ఇండ్లను మాత్రమే లక్ష్యంగా చేసుకుంటూ అధికార పార్టీ నేతల అక్రమ నిర్మాణాలను వదిలేస్తున్నారని విమర్శించారు. హైడ్రా చర్యల్లో పారదర్శకత, సమానత్వం ఉండాలని, అధికార పార్టీ నేతలకు ఒక న్యాయం, సామాన్య ప్రజలకు మరో న్యాయం ఉండకూడదని సూచించారు. హైకోర్టు ఆదేశాలను ప్రస్తావిస్తూ సామాన్యులపై చర్యలు తీసుకుంటున్న ప్రభుత్వం, అదే చట్టాన్ని అధికార పార్టీ నేతల విషయంలో ఎందుకు అమలు చేయడం లేదని నిలదీశారు. పారదర్శకత, సమానత్వంతో చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.

రాష్ట్రంలోని నిషేధిత భూముల విస్తీర్ణం బీఆర్ఎస్ అధికారం నుంచి దిగే సమయానికి 16 లక్షల ఎకరాలు ఉండగా, కాంగ్రెస్ హయాంలో అది కోటి ఎకరాలకు చేరిందని చెప్పారు. భూ వ్యవహారాల్లో అవినీతి, కమీషన్ల కోసమే నిషేధిత భూముల జాబితాను పెంచుతున్నారని విమర్శించారు. హైదరాబాద్‌లో వేలాది ఇండ్లను కూల్చివేసి ఒక కొత్త ఇల్లు కూడా నిర్మించలేదని, దీంతో రియల్ ఎస్టేట్ రంగానికి తీవ్ర నష్టం వాటిల్లుతున్నదని ఆందోళన వ్యక్తంచేశారు. ముఖ్యమంత్రి చేతిలో హైడ్రా బ్లాక్ మెయిలింగ్, ఎక్స్‌టార్షన్ సాధనంగా మారిందని విమర్శించారు. బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రాగానే హైకోర్టు సూచనలకు అనుగుణంగా హైడ్రాను రద్దు చేస్తామని ప్రకటించారు.

### యువత తిరుగుబాటును తేలికగా తీసుకోవద్దు

దేశంలో యువత ఏ రాజకీయ పార్టీ అండ లేకుండానే తిరుగుబాటు జెండా ఎగురవేసిందని కేటీఆర్ చెప్పారు. నీట్ పేపర్ లీక్ కేవలం ఒక ట్రిగ్గర్ మాత్రమేనని, విద్య, ఉపాధి వంటి రంగాల్లో కేంద్ర ప్రభుత్వ వైఫల్యాల వల్ల యువతలో అసంతృప్తి పేరుకుపోయిందని చెప్పారు. ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మోదీ ప్రకటించారని, కానీ, ఇవ్వడం లేదని, యువతకు ఇచ్చిన హామీల్లో అనేకం అమలు చేయకపోవడంతో కేంద్రంపై తీవ్ర కోపంతో ఉన్నారని చెప్పారు.దేశ యువతలో నిరాశా నిస్పృహలు పెరుగుతున్నాయని, ప్రస్తుత పరిస్థితులపై వారికి స్పష్టమైన అవగాహన ఉన్నదని పేర్కొన్నారు. ఈ పరిణామాలను అన్ని రాజకీయ పార్టీలు సీరియస్‌గా తీసుకొని ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఉన్నదని చెప్పారు. గతంలోనే కేసీఆర్ దేశ యువత స్పందిస్తుందని చెప్పారని గుర్తుచేశారు. నేపాల్ తరహా జనరేషన్-జెడ్ ఉద్యమాలు భారత్‌లో కూడా వచ్చే అవకాశం ఉన్నదని హెచ్చరిస్తూ, యువత ఆకాంక్షలను నిర్లక్ష్యం చేస్తే రాజకీయ వ్యవస్థకే సవాల్‌గా మారుతుందని వ్యాఖ్యానించారు. డీలిమిటేషన్‌పై దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగొద్దు

జనాభా నియంత్రణలో విజయవంతమైన రాష్ట్రాలను శిక్షిస్తూ, జనాభా పెరిగిన రాష్ట్రాలకు ప్రయోజనం చేకూరేలా డీలిమిటేషన్ ఉండకూడదని కేటీఆర్ పునరుద్ఘాటించారు. డీలిమిటేషన్ ఉద్దేశం వికేంద్రీకరణ, ప్రజలకు మరింత చేరువలో ప్రజాప్రతినిధులను అందుబాటులో ఉంచడమేనని చెప్పారు. మహిళా రిజర్వేషన్ల బిల్లును డీలిమిటేషన్‌తో ముడిపెట్టి రాజకీయ గందరగోళం సృష్టించారని విమర్శించారు.

ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో లోక్‌సభ స్థానాలు పెంచాల్సి ఉన్నా 12 ఏండ్లుగా అమలు చేయలేదని గుర్తుచేశారు. అసెంబ్లీ స్థానాలను ఎందుకు పెంచడం లేదని నిలదీశారు. ఇప్పటికే పార్లమెంట్ ఆమోదించిన చట్టాలనే అమలుచేయని ప్రభుత్వం కొత్త హామీలను ప్రజలు ఎలా నమ్మాలని ప్రశ్నించారు. 1971 జనాభా లెకల తర్వాత డీలిమిటేషన్‌ను నిలిపివేయడంతో దక్షిణాది రాష్ట్రాలు కుటుంబ నియంత్రణను సమర్థంగా అమలు చేశాయని, ఉత్తర భారత రాష్ట్రాల్లో జనాభా పెరిగిందని పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగకుండా కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఢిల్లీ పర్యటన సందర్భంగా కేంద్ర మంత్రులతో తెలంగాణకు సంబంధించిన పలు అభివృద్ధి అంశాలను చర్చించినట్టు తెలిపారు. రాష్ట్ర ప్రయోజనాలకు సంబంధించిన విషయాలను కేంద్రం దృష్టికి తీసుకెళ్లామని, న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు.

# రాజకీయ నైతికతకు ప్రతీక జైపాల్ రెడ్డి

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**న్యూఢిల్లీ,జూలై28 :** రాజకీయాల్లో నైతికతకు ప్రతీక కేంద్ర మాజీ మంత్రి ఎస్.జైపాల్ రెడ్డి అనిముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి కొనియాడారు. కేంద్ర మాజీ మంత్రి ఎస్.జైపాల్ రెడ్డివర్ధంతిని పురస్కరించుకొని సీఎం రేవంత్ రెడ్డి ఆయనచిత్రపటానికిపూలమాల వేసి నివాళు లర్పించారు. విద్యార్థి నాయకునిగాప్రస్థానం ప్రారంభించిన జైపాల్ రెడ్డి తన తుది శ్వాస వరకువిలువలు, సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్నారని సీఎం పేర్కొన్నారు. తనవిషయపరిజ్ఞానం, వాగ్ధాటితో అటు ప్రజలు, ఇటు పార్లమెంట్‌లోతనదైన ముద్ర వేసిన ఘనత జైపాల్ రెడ్డిదని సీఎం తెలిపారు. ఆయన ఆశయాలను రాష్ట్ర ప్రభుత్వం కొనసాగిస్తుందని సీఎం తెలిపారు. కార్యక్రమంలో పీసీసీ అధ్యక్షుడుమహేష్ గౌడ్, కాంగ్రెస్ నేతలు రోహిణ్ రెడ్డి, తుమ్మల యుగంధర్ పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం

### ప్రజావాణిని పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్,జూలై28 :** ప్రజా సమస్యలకు వేగవంతమైన పరిష్కారం అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని హైదరాబాద్ జిల్లా ఇంచార్జి, బీసీ సంక్షేమం మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మంగళవారం ప్రజా భవన్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. ప్రజావాణికి వచ్చిన ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించి, సంబంధిత అధికారులతో నేరుగా ఫోన్‌లో మాట్లాడి సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ప్రధానంగా భూ సమస్యలు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, 2ఃఊఐ గృహాలు, రెవెన్యూ, మున్సిపల్, సంక్షేమం తదితర వివిధ శాఖలకు సంబంధించిన ఫిర్యాదులపై సమీక్ష నిర్వహించి, అర్హులైన ప్రతి దరఖాస్తుదారుడికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రవాసి ప్రజావాణి ద్వారా విదేశాల్లో ఉపాధి, ఉద్యోగాలు, ఇతర కారణాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న తెలంగాణ ప్రజల వినతులను కూడా మంత్రి పరిశీలించి, సంబంధిత శాఖల సమన్వయంతో వీలైనంత త్వరగా పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజావాణిలో ప్రజల నుంచి ప్రతిరోజూ అందుతున్న వినతులు, వాటి పరిష్కార స్థితి, శాఖల వారీగా తీసుకుంటున్న చర్యలపై మంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రతి వినతిని బాధ్యతాయుతంగా పరిశీలించి, నిర్ణీత గడువులో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఎ÷-లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ చిన్నారెడ్డి, ప్రజావాణి నోడల్ అధికారి విద్యాసాగర్‌లతో మంత్రి మాట్లాడి ప్రజావాణి నిర్వహణ, సమస్యల పరిష్కార ప్రక్రియపై వివరాలు తెలుసుకున్నారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటోందని, ప్రజావాణి ద్వారా వచ్చిన ప్రతి వినతికి పారదర్శకంగా, వేగవంతంగా పరిష్కారం అందేలా రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

# హామీల అమలులో కమిటీలదే కీలక పాత్ర

### హామీలు అమలయ్యేలా చూడాల్సిన బాధ్యత వారితే

### హామీల అమలు కమిటీల సమావేశంలో స్పీకర్ ప్రసాద్ కుమార్

**హైదరాబాద్,జూలై28 :** పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రభుత్వ హామీల అమలు కమిటీల పాత్ర చాలా గొప్పదని శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. శాసనసభ సమావేశాల సందర్భంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసే విదంగా చూడాల్సిన బాధ్యత హామీల కమిటీదని అన్నారు. ఆవిధంగా పనిచేయాలని సూచిస్తున్నాను. నియామాల కమిటీ శాసనసభ సక్రమమైన, సమర్ధవంతమైన ,ప్రజాస్వామ్య బద్ధమైన నిర్వాహణలో అత్యంత కీలకమైన పాత్రను పోషిస్తుందన్నారు. శాసనసభ భవనంలోని స్పీకర్ ఛాంబర్ లో మంగళవారం శాసనసభ ప్రభుత్వ హామీల అమలు కమిటీ , శాసనసభ యొక్క నియమాల కమిటీ , శాసనసభ యొక్క నైతిక విలువల కమిటీల ప్రారంభ సమావేశం జరిగింది. శాసన సభాపతిగడ్డం ప్రసాద్ కుమార్ , శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, శాసనసభ హామీల అమలు కమిటీ చైర్మన్ పటోళ్ల సంజీవరెడ్డి, సభ్యులు జె. అనిరుధ్ రెడ్డి, జారే ఆదినారాయణలు హాజరయ్యారు. రూల్స్ కమిటీ సమావేశానికి కమిటీ సభ్యులు దానం నాగేందర్, తూడి మెఘారెడ్డి, భూక్యా మురళి నాయక్, హాజరయ్యారు. శాసనసభ నైతిక విలువల కమిటీ చైర్మన్ రేవూరి ప్రకాష్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో సభ్యులు జి. మధుసూదన్ రెడ్డి ,కౌన్సిల్ సెక్రటరీ డా. వి నరసింహా చార్యులు, అసెంబ్లీ సెక్రటరీ రేండ్ల తిరుపతి పాల్గొన్నారు. శాసనసభ చట్టాల ద్వారానే కాకుండా ఆ చట్టాలను రూపొందించే సభ్యుల ప్రవర్తన, నిబద్ధత మరియు వ్యవహార శైలి ద్వారా కూడా అంచనా వేయబడుతుందని స్పీకర్ అన్నారు. ప్రజల విశ్వాసాన్ని పరిరక్షించడం మరియు ప్రజాస్వామ్య వ్యవస్థల పట్ల నమ్మకాన్ని బలోపేతం చేయడం అనే ఉద్యేశ్యంతోనే ప్రపంచ వ్యాప్తంగా పార్లమెంటరీ వ్యవస్థలో నైతిక విలువల కమిటీ అనే వ్యవస్థ అభివృద్ధి చెందింది. రాగద్వేషాలకు అతీతంగా, నిష్పక్షపాతంగా కమిటీలు పనిచేయాలి. శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు మాట్లాడుతూ...శాసనసభలో సభ్యులకు మొదటిగా ఇచ్చేది రూల్స్ బుక్, దానికి అనుగుణంగా స్పీకర్ శాసనసభను నడుపుతారని అన్నారు. గత ప్రభుత్వంలో రూల్స్ బుక్ ను మార్చివేశారు. శాసనసభను సమర్ధవంతంగా నడపడానికి కమిటీ అధ్యక్షులు, సభ్యులు కలిసి నూతన నిబంధనలతో రూల్స్ బుక్ ను రూపొందించాలి. శాసనసభ కమిటీలు ఇతర రాష్ట్రాలలో కూడా స్టడీ టూర్ చేసి ఆయా రాష్ట్రాల శాసనసభలలో అమలవుతున్న నిబంధనలను పరిశీలించాలి, వారి సలహాలు తీసుకోవాలని నా సూచన అని అన్నారు. సభలో నియమాలను పాటించే విదంగా చూడడంతో పాటుగా, సభ హుందాతనాన్ని కాపాడడంలో విలువల కమిటీది కీలక పాత్ర అన్నారు. కమిటీ నిర్ణయాలు పారదర్శకంగా ఉంటూ తెలంగాణ రాష్ట్రం ఒక రోల్ మోడల్ గా ఉండే విదంగా ఎథిక్స్ కమిటీ సూచనలు ఉండాలన్నారు. కమిటీల చైర్మన్లు మాట్లాడుతూ... శాసనసభ మాపై ఉంచిన నమ్మకానికి అనుగుణంగా పనిచేస్తూ సభ గౌరవాన్ని పెంచుతామని తెలిపారు.

# మైనర్లందరినీ వదిలేయండి

నేరచరిత్ర లేనివారికే వర్తింపు..

నమోదైన ఎఫ్ఐఆర్ల మీద దర్యాప్తు కొనసాగించవచ్చు

విద్యార్థుల కేసులపై సుప్రీం ఆదేశాలు..

పోలీసుల లాఠీచార్జిపై సిట్ ఏర్పాటును పరిశీలిస్తున్నాం

నిరసనలపై పోలీసులు ఎలా వ్యవహరించాలన్న మార్గదర్శకాలను సమీక్షించాల్సి ఉందని వ్యాఖ్య

ఢిల్లీతోపాటు పలు రాష్ట్రాల్లో విద్యార్థుల మీద పోలీసులు దారుణంగా దాడి చేశారు

మాజీ సీజేఐ లేదా సుప్రీం మాజీ జడ్జితో సిట్ ఏర్పాటు చేయాలి..

పిటిషనర్ల తరపు న్యాయవాదులు



**న్యూఢిల్లీ :** నీట్ తదితర ప్రశ్నపత్రాల లీక్ ఘటనలపై జరిగిన నిరసన ప్రదర్శనల్లో పాల్గొని అరెస్టయిన 18 ఏళ్లలోపు విద్యార్థులందరినీ తక్షణం విడుదల చేయాలని అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలను సుప్రీంకోర్టు ఆదేశించింది. నేర చరిత్ర లేని మైనర్ విద్యార్థులను విడిచిపెట్టాలని, వారి మీద ఎటువంటి బల వంతపు చర్యలు తీసుకోకూడదని పేర్కొంది. ఇప్పటికే నమోదైన ఎఫ్ఐఆర్ మీద దర్యాప్తు కొనసాగించవచ్చని తెలిపింది. మరోవైపు, ఢిల్లీతోపాటు వివిధ రాష్ట్రాల్లో విద్యార్థుల ర్యాలీల మీద పోలీసులు దమనకాండ జరిపారన్న ఆరోపణలపై సమగ్రంగా, నిజాయితీగా, స్వతంత్ర దర్యాప్తు జరిపేందుకు ఒక టాస్క్ ఫోర్సు లేదా ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్ను) నియమించే అంశాన్ని పరిశీలిస్తున్నా మని సుప్రీంకోర్టు తెలిపింది. పోలీసు సిబ్బందిపై కూడా దాడులు జరిగాయని వారి కుటుంబ సభ్యులు చేసిన ఫిర్యాదులను కూడా ఈ దర్యాప్తులో పరిశీలించాల్సి ఉంటుందని పేర్కొంది. సిట్ ఏర్పాటుపై తాము నిర్ణయం తీసుకునేలోపు తమ వాదనలువినిపించాలని కేంద్రప్రభుత్వానికి, ఢిల్లీ, మహా రాష్ట్ర, మధ్యప్రదేశ్, బిహార్, అస్సాం, కేరళ, పశ్చిమ బెంగాల్, మధ్యప్రదేశ్, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాలకు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. ఈ నెల 20వ తేదీన ఢిల్లీలో జరిగిన విద్యార్థుల ర్యాలీ మీద, తర్వాత వివిధ రాష్ట్రాల్లో జరిగిన ర్యాలీల మీద పోలీ సులు అతిగా బలప్రయోగం చేశారంటూ పలు పిటి షన్లు దాఖలయ్యాయి. వీటి మీద సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్మాలా బాగ్చీ, జస్టిస్ మోహనలతో కూడిన ధర్మాసనం మంగళవారం విచారణ జరిపింది. పోలీసులు, రాపిడ్ యాక్షన్ ఫోర్స్ (ఆర్ఎఫ్) దళాలు ఓ డీసీపీ ర్యాంకు అధి కారి ఆదేశాలతో విచ్చలవిడిగా కొట్టారని పిటిషనర్లు ఆరోపించారు. మేకులు దించిన లాఠీలతో కొట్టారని, కరెంటు షాక్ కలిగించే ఎలక్ట్రిక్ బ్యాటన్లతో దాడి చేశారని, రబ్బరు బుల్లెట్లను, పెల్లెట్గాన్స్ను, టియర్ గ్యాస్ ను యదేచ్ఛగా ప్రయోగించారని తెలిపారు. మాజీ సీజేఐ లేదా సుప్రీంకోర్టు మాజీ జడితో సిట్ను ఏర్పాటు చేసి దర్యాప్తు జరిపించాలని, ఈ ఘటనలకు బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ సందర్భంగా సీజేఐ స్పందిస్తూ... "దీని మీద ఒక స్వతంత్ర దర్యాప్తు ఎందుకు జరపకూ డదు?' అని కేంద్రప్రభుత్వం న్యాయవాదిని ఉ ద్దేశించి ప్రశ్నించారు. అతిగా ఎవరు వ్యవహరించినా చట్టం తన పని తాను చేస్తుందని, దర్యాప్తు ద్వారా బాద్యు లను గుర్తించి శిక్షించాల్సిందేనని, లేకపోతే దర్యాప్తు నకు అర్థమే లేదన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో నిరసనలు సర్వసాధారణమని, వాటి పట్ల పోలీ సులు ఎలా వ్యవహరించాలి అన్నదానిపై ప్రస్తుతం ఉన్న మార్గదర్శకాలను సమీక్షించి, మెరుగుపరచా ల్సిన సమయం వచ్చిందన్నారు. ప్రజల శాంతియుత నిరసనలపై టియర్ గ్యాస్ వంటివి ప్రయోగించ వచ్చా అన్న అంశాలను పరిశీలించాల్సి ఉందన్నారు. దీనిపై అఖిల భారత స్థాయిలో అధ్యయనం జరిపేందుకు హైపవర్ కమిటీని నియమించా ల్సిన అవసరం ఉందని సీజేఐ వ్యాఖ్యానిం చారు. సీసీటీవీ ఫుటేజ్, డ్రోన్ ఫుటేజ్, పోలీ సులు వద్ద ఉన్న బాడీ కెమెరాల రికార్డింగ్స్ను భద్రపరచాలని విద్యా ర్థుల నిరసనలు జరి గిన అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలను ఆదేశించారు. తదుపరి విచారణను ఆగస్టు 3వ తేదీకి వాయిదా వేశారు.

## వాళ్లేమైనా ఉగ్రవాదులా

ఢిల్లీలో జరిగిన చలో సంసద్ సందర్భంగా పోలీ సులు పెల్లెట్గాన్స్ను ప్రయోగించటాన్ని వ్యతిరేకిస్తూ ఇంటలిజెన్స్ బ్యూరో (ఐబీ) మాజీ స్పెషల్ డైరెక్టర్ యశోవర్ధన్ ఆజాద్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. జమ్ముకశ్మీర్ లో రాళ్లు విసిరే మూకలను చెద రగొట్టటానికి ప్రవేశపెట్టిన పెల్లెటన్స్ను విద్యార్థుల మీద ఎలా ప్రయోగిస్తారని ఆయన ప్రశ్నించారు. వాళ్లు ఉగ్రవాదులో, సాయుధ తిరుగుబాటుదా రులో కాదు. తమకున్న ప్రజాస్వామ్య నిరసన హక్కును వినియోగించుకుంటున్న విద్యార్థులు. వాళ్ల మీద పెల్లెటన్స్ వాడటం నన్ను తీవ్రంగా కలచివేసింది' అని పేర్కొన్నారు. పెల్లెటన్స్ వాడకం 'మీద జమ్మూకశ్మీర్ లో కూడా తీవ్ర ఆందోళన వ్యక్త మైందని, ప్రాణాలకు ప్రమాదం తలెత్తే అత్యంత అరుదైన సందర్భాల్లో తప్ప వాటిని వాడకుండా నిషేధం విధించాలని కోరారు. మరోవైపు, ఢిల్లీలో జరి గిన 'చలో సంసద్ లో తాము పాలొనకపోయినా. పోలీసులు ప్రయోగించిన పెల్లెట్రిన్లో గాయాల పాలయ్యామని ప్రశాంత్కుమార్, షేక్ ఎర్దాద్ అనే ఇద్దరు వ్యక్తులు సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు.

# భవిష్యత్లో పేపర్ లీకులకు అడ్డుకట్ట

యాంటీ పేపర్ లీక్ బిల్లుపై మంత్రి జితేంద్ర సింగ్

లీకులకు పాల్పడితే పదేళ్ల జైలు..పది కోట్ల జరిమానా

గతంలో లీకులు జరిగినా చర్యలు తీసుకోని ప్రభుత్వాలు

లోక్సభలో బిల్లుపై చర్చలో కేంద్రమంత్రి జితేంద్ర సింగ్

**న్యూఢిల్లీ,జూలై28 :** భవిష్యత్లో పేపర్ లీక్లు అరికట్టేందుకే యాంటీ పేపర్ లీక్ బిల్లును తీసుకువస్తున్నట్లు కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ స్పష్టం చేశారు. మంగళవారం యాంటీ పేపర్ లీక్ బిల్లుపై లోక్సభలో చర్చలో మాట్లాడుతూ.. దేశ చరిత్రలోనే ఈ చట్టం ఒక మైలురాయిగా నిలుస్తుందని జితేంద్ర సింగ్ అభివర్ణించారు. విద్యార్థుల భవిష్యత్ కోసం మోదీ కృషి చేస్తున్నారని వివరించారు. దేశవ్యాప్తంగా పేపర్ లీక్లు జరుగుతున్నాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ హయాంలోనూ ఆర్ఆర్బీ పేపర్ లీక్ అయ్యిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పాలనలో ఎన్నోసార్లు పరీక్షా పత్రాలు లీకయ్యాయని మండిపడ్డారు. అయితే పరీక్షల నిర్వహణలో సంస్కరణలను కాంగ్రెస్ వ్యతిరేకించిందని తెలిపారు. 2010లో ఎన్టిఎ ఏర్పాటు విజ్ఞప్తిని కాంగ్రెస్ పట్టించుకోలేదని కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. నీట్ పరీక్షా పత్రం లీక్, విద్యా వ్యవస్థలో సంస్కరణలు తీసుకురావాలంటూ కాక్రోచ్ జనతా పార్టీ చేపట్టిన ఆందోళనలు తీవ్ర రూపం దాల్చడంతో కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్.. తన పదవికి రాజీనామా చేశారు. పేపర్ల లీకులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు కేంద్రం చర్యలు చేపట్టింది. అందుకోసం 2024 నాటి ప్రవేశ పరీక్షల చట్ట సవరణ బిల్లును సోమవారం లోక్సభలో కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ ప్రవేశపెట్టారు. ఈ క్రమంలో విద్యార్థులు, యువత పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి పేపర్ లీక్ నిరోధక బిల్లు నిదర్శనమని జితేంద్రసింగ్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనూ ఇటువంటి ఘటనలు చోటుచేసుకున్నాయన్నారు. ఇవి క్రమంగా వ్యవస్థాగత నేరాలుగా మారాయని, వీటిని అరికట్టేందుకే చట్టంలో మార్పులు చేస్తున్నామని సభకు వివరించారు. 2009, 2011లో ఎన్నో పేపర్లు లీకయ్యాయి. 2012లో ఎయిమ్స్ ప్రవేశ పరీక్ష పేపర్ లీక్ అయ్యింది. యూపీ, తమిళనాడుల్లోనూ ఈ ఘటనలు చోటుచేసు కున్నాయి. ఎన్నో ప్రవేశ, ఉద్యోగ నియామక పరీక్షల పేపర్లు లీక్ అయ్యాయి. వీటిని అరికట్టేందుకు 1992, 2010లోనూ ప్రయత్నాలు జరిగాయి. అయితే, అవి ఎందుకు పూర్తి కాలేదో నాటి పాలకులే సమాధానం చెప్పాలి. క్రమంగా ఇవి వ్యవస్థాగత నేరాలుగా మారాయి. ఇటీవల నీట్ పేపర్ లీక్ విషయం తెలియగానే ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. ఇటువంటి నేరాలను అరికట్టేందుకు ప్రస్తుతం తీసుకొచ్చిన బిల్లు ఎంతో ఉపయోగకరం. నిందితులను కఠినంగా శిక్షించేందుకు బిల్లులో నిబంధనలు రూపొందించాం. దోషులకు శిక్షలను పదేళ్లకు పెంచాం. లీకేజీ గ్యాంగ్లకు జరిమానాను రూ.కోటి నుంచి రూ. 10 కోట్లకు పెంచాం. కేసుల విచారణకు ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేశాం అని కేంద్ర మంత్రి పేర్కొన్నారు.

# విద్యార్థులపై దమనకాండకు సమాధానం ఇవ్వండి

దాడి చేయమని ఎవరు ఆదేశించారో చెప్పండి

యువత ఆలోచనలను పట్టించుకోని ప్రధాని మోడీ

యాంటీ పేపర్ లీక్ బిల్లు చర్చలో ప్రభుత్వాన్ని నిలదీసిన ప్రియాంక

**న్యూఢిల్లీ :** నీట్ ప్రశ్నపత్రం లీక్, విద్యా వ్యవస్థలో సంస్కరణల కోసం ఆందోళన చేస్తున్న విద్యార్థులపై జరిగిన దమనకాండకు సమాధానం చెప్పాలని కేంద్ర హోం మంత్రి అమిత్ షాని ప్రియాంక గాంధీ డిమాండ్ చేశారు. ఆందోళనలో పాల్గొన్న విద్యార్థులపై దాడి చేయాలని ఎవరు ఆదేశించారని ఆమె సూటిగా ప్రశ్నించారు. వారిపై టియర్ గ్యాస్ ఎందుకు ప్రయోగించారు.. అలాగే విద్యార్థులపై పెల్లెట్ గన్స్ ప్రయోగించాల్సిన అవసరం ఎందుకు వచ్చిందంటూ కేంద్రానికి ప్రియాంక గాంధీ వరుసగా ప్రశ్నలు సంధించారు. అలాగే ప్రభుత్వ తీరును గట్టిగా తూర్పారా బట్టారు. యాంటీ పేపర్ లీక్ బిల్లుపై మంగళవారం లోక్సభలో చర్చ సందర్భంగా ఎంపీ ప్రియాంక గాంధీ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ వైఖరిపై యువత ఆగ్రహంతో ఉందని అన్నారు. దేశ యువతను చూసి కేంద్రం భయపడుతోందని విమర్శించారు. విద్యావ్యవస్థను ఆర్ఎస్ఎస్ కబ్జా చేసిందని ఆరోపించారు. నీట్ ప్రశ్నపత్రం లీక్ కారణంగా చనిపోయిన విద్యార్థుల కుటుంబాలకు న్యాయం జరగాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. పిల్లలను కోల్పోయిన తల్లిదండ్రుల బాధను ఎవరు తీరుస్తారని కేంద్రాన్ని ఆమె ప్రశ్నించారు. ఆ తల్లిదండ్రులు ఎంతో ఆవేదనతో ఉన్నారని పేర్కొన్నారు. ఆందోళన చేసిన విద్యార్థులు తీవ్రవాదులు కాదు కదా? అంటూ కేంద్రంపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. విద్యార్థులపై లాఠీఛార్జ్ చేయాల్సిన అవసరం ఏమిటని కేంద్రాన్ని నిలదీశారు. ప్రశ్నపత్రాల లీక్తో పిల్లల జీవితాలతో ఆడుకుంటున్నారని కేంద్ర ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పేపర్ లీక్ ఘటనలకు కారణమైన మాఫియాను అరికట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. పేపర్ల లీక్ల వల్ల విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుం టున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేపర్ల లీక్లతో వేల మంది విద్యార్థుల ఆత్మస్థైర్యం దెబ్బతిందని ప్రియాంక గాంధీ ఆందోళన చెందారు. 152 సార్లు పేపర్ లీక్స్ జరిగాయని.. అయినా ఒక్కరిపైనా కూడా చర్యల్లేవని కాంగ్రెస్ ఎంపీ పెదవి విరిచారు. ప్రతి ఏటా బడ్జెట్లో విద్యాశాఖ కేటాయింపులను తగ్గిస్తున్నారని విమర్శించారు. పదవికి రాజీనామా చేసిన మంత్రికి ఘనస్వాగతం పలకడం.. సిగ్గుపడేలా ఉందని అన్నారు. దేశంలో యువత ఏం కోరుకుంటోందో అర్థం కావట్లేదని ప్రధాని మోదీకి ప్రియాంక గాంధీ చురకలంటిం చారు. మహిళలను అవమానించిన ప్రహ్లాద్ జోషికి విద్యాశాఖ కేటాయించారని ఆరోపించారు. దేశంలో పరీక్షా విధానం ఘోరంగా విఫలమైందని అన్నారు. మార్చుకో వాల్సింది కెమెరా యాంగిల్స్ కాదంటూ మోదీకి సూచించారు. తన మనసులోని యాంగిల్స్ను మార్చుకోవాలని మోదీకి స్పష్టం చేశారు. తన సలహాదారులను మార్చుకోవాలని ప్రధాని మోదీకి కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ హితవు పలికారు.

## రేపిస్ట్లను సమర్థించే వ్యక్తికి విద్యాశాఖ

ప్రహ్లాద్ జోషిపై మండిపడ్డ రాహుల్ గాంధీ

**న్యూఢిల్లీ :** కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ కేంద్ర విద్యాశాఖ మంత్రి ప్రహ్లాద్ జోషిపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. ప్రహ్లాద్ జోషి అత్యంత నీచమైన ప్రవర్తన కలిగిన వ్యక్తి అంటూ రాహుల్ మండిపడ్డారు. రేపిస్ట్లను ఆయన రక్షిస్తున్నారని ఆరోపించారు. మంగళవారం పార్లమెంట్ బయట రాహుల్ గాంధీ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. రాహుల్ మాట్లాడుతూ.. 'యువత విద్యావ్యవస్థపై నిరసనలు తెలుపుతోంది. చాలా మంది అమ్మాయిలు ఆందోళనలు చేస్తున్నారు. పోలీసులు వారిపై లాఠీఛార్జ్ చేశారు. అంతటితో ఆగకుండా.. రేపిస్ట్లను సమర్థించే ఓ వ్యక్తిని బీజేపీ విద్యాశాఖ మంత్రిని చేసింది. ఆయన అత్యంత నీచమైన వ్యక్తి. రేపిస్ట్లకు రక్షణ కావాలని చెప్పే వ్యక్తి కంటే మించిన నీచమైన వ్యక్తి మరొకరు ఉండరు. అలాంటి వ్యక్తి భారతదేశ విద్యాశాఖ మంత్రిగా ఉన్నారు' అని వ్యాఖ్యానించారు. బిల్కిస్ బానో గ్యాంగ్రేప్ కేసులో దోషుల శిక్షా కాలాన్ని తగ్గించి, విడుదల చేయడాన్ని గతంలో ప్రహ్లాద్ జోషి సమర్థిస్తూ వ్యాఖ్యలు చేశారు. ఆ వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ రాహుల్ ఆయనపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

# కీలక బిల్లులుపై ఎన్డిఎ ఎంపిలతో మోడీ చర్చ

పార్లమెంట్ వ్యూహాలపై ప్రధాని దిశానిర్దేశం

ఎన్డిఎ పక్ష ఎంపిలతో మంగళ్ మిలన్ భేటీ



**న్యూఢిల్లీ:** పార్లమెంట్లో ప్రవేశపెట్టనున్న కీలక బిల్లులు, విపక్షాల వ్యూహాన్ని ఎదుర్కోవడం, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం వంటి అంశాలపై ప్రధాని మోడీ విస్తృతంగా చర్చించారు. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన మంగళవారం పార్లమెంట్ లైబ్రరీ భవనంలో ఎన్డీయే పార్లమెంటరీ పార్టీ 'మంగళ్ మిలన్' సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఈ సందర్భంగా ప్రభుత్వ నిర్ణయాలకు సంపూర్ణ మద్దతు తెలుపుతూ సభా కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొనాలని కూటమి ఎంపీలకు ప్రధాని మోదీ సూచించారు. సమావేశంలో ప్రధానంగా లోక్సభలో ప్రవేశపెట్టిన 'పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (సవరణ) బిల్లు-2026' ఆమోదంపై వ్యూహాన్ని ఖరారు చేశారు. పేపర్ లీక్లు, మాల్ప్రాక్టీస్లను అరికట్టేందుకు ఈ బిల్లులో కఠిన నిబంధనలు ప్రతిపాదించారు. నేరస్థులకు గరిష్ఠంగా 10 ఏళ్ల జైలు శిక్ష, రూ.10 కోట్ల జరిమానా విధించడంతో పాటు, కేసుల వేగవంతమైన విచారణ కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేయాలని బిల్లులో ప్రతిపాదించినట్లు సమావేశంలో చర్చించారు. ఇక భారత్ కుదుర్చుకున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల వల్ల కలుగుతున్న ప్రయోజనాలను కూటమి ఎంపీలకు కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ వివరించారు. భారత ఎగుమతుల పెరుగుదల, పెట్టుబడుల ఆకర్షణ, ఉపాధి అవకాశాల విస్తరణలో ఈ ఒప్పందాలు కీలకంగా మారాయని ఆయన పేర్కొన్నారు. మత్స్యశాఖకు సంబంధించిన ప్రభుత్వ పథకాలు, భవిష్యత్ కార్యాచరణపై కేంద్ర మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ వివరించారు. మత్స్యకారుల ఆదాయం పెంపు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఎగుమతుల ప్రోత్సాహానికి ప్రభుత్వం చేపడుతున్న చర్యలను ఆయన ఎంపీలకు వివరించారు. మరోవైపు, జులై 20న ఢిల్లీలో విద్యార్థుల నిరసనపై పోలీసు చర్యను ప్రశ్నిస్తూ సభను అడ్డుకుంటున్న విపక్షాలకు తగిన రీతిలో సమాధానం ఇవ్వాలని ఎన్డీయే నిర్ణయించింది. ఈ సమావేశంలో కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్నాథ్ సింగ్, కిరణ్ రిజిజు, పీయూష్ గోయల్, రాజీవ్ రంజన్ సింగ్తో పాటు ఎన్డీయే భాగస్వామ్య పక్షాల ఎంపీలు పాల్గొన్నారు.

## ఆన్లైన్ మోసాలను అరికట్టే చర్యలు

ఐడీపీఐసీని ఏర్పాటు చేశామన్న ఆర్థికమంత్రి

**న్యూఢిల్లీ :** దేశంలో ఆన్లైన్ మోసాలను అరికట్టేందుకు 'ఇండియా డిజిటల్ పేమెంట్ ఇంటెలిజెన్స్ కార్పొరేషన్ (ఐడీపీఐసీ)' ను ఏర్పాటు చేసినట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. ఏఐ వంటి సాంకేతికతను ఉపయోగించి.. బ్యాంకులు, ఆర్థిక సంస్థలను అలర్ట్ చేసేలా దీనిని రూపొందించినట్లు చెప్పారు. సైబర్ మోసాల కట్టడికి తీసుకుంటున్న చర్యలపై రాజ్యసభలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆమె లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. పెరుగుతున్న సైబర్ ముప్పులను ఎదుర్కొనేందుకు భద్రతా చర్యలను మరింత బలోపేతం చేస్తున్నాం. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తో సంప్రదించి ఐడీపీఐసీని ఏర్పాటు చేశాం. కృత్రిమ మేధ, మెషిన్ లెర్నింగ్, బిగ్ డేటా అనలిటిక్స్ వంటి అత్యాధునిక సాంకేతికతల సహాయంతో మోసాలను వెంటనే గుర్తించి సంబంధిత విభాగాలకు హెచ్చరికలు జారీ చేస్తుంది. మెటాడేటా స్థాయిలో సైబర్ సెక్యూరిటీ ముప్పులను గుర్తించేందుకు జాతీయ సైబర్ సమన్వయ కేంద్రాన్ని ఇండియన్ కంప్యూటర్ ఎమ్జెగ్గ÷న్సీ రెస్పాన్స్ టీమ్ ఏర్పాటు చేసింది. అదేవిధంగా సెర్ట్-ఇన్ పర్యవేక్షణలోనే ఆర్థిక రంగానికీ ఓ నోడల్ ప్రతిస్పందన బృందాన్ని ఏర్పాటు చేశాం. ఇవి ఎప్పటికప్పుడు భాగస్వామ్యపక్షాలతో సమాచారాన్ని పంచుకుంటాయి. తద్వారా సకాలంలో చర్యలు తీసుకునేందుకు వీలుంటుందని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు.

## మోడీకి రీల్స్పై ఉన్న శ్రద్ధ.. విద్యార్థులపై లేదు

కొత్త బిల్లులో కూడా చిత్తశుద్ధి కనిపించడం లేదు

2024లో చట్టం తెచ్చినప్పుడే ఈ ఆలోచన ఎందుకు లేదు

మంత్రి ప్రధాన్ను తప్పించి..ప్రధాని మోడీని కాపాడారు

లోక్సభలో చర్చ సందర్భంగా గొగో, అఖిలేశ్ల విమర్శలు

**న్యూఢిల్లీ :** పేపర్ లీక్లకు వ్యతిరేకంగా విద్యార్థులు పోరాటం చేస్తుంటే.. మోదీ మాత్రం రీల్స్ చేస్తూ కూర్చున్నారని కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగోయ్ విమర్శించారు. సమస్యపై కాకుండా ఇన్స్టాగ్రామ్పైనే ఆయన ఎక్కువ దృష్టి పెట్టారన్నారు. లోక్సభలో యాంటీ-పేపర్ లీక్ బిల్లుపై చర్చలో గొగోయ్ మాట్లాడారు. ప్రశ్నపత్రాల లీకేజీని అరికట్టేందుకు ప్రభుత్వం 2024లో ప్రవేశపెట్టిన చట్టం కఠినంగా ఉంటే.. పేపర్లీక్ ఎలా జరిగిందని ప్రశ్నించారు. లీకేజీ సమస్యను పరిష్కరించడంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి


లేదన్నారు. ఈ బిల్లుకు ప్రతిపాదించిన సవరణలను పరిశీలిస్తే.. అర్థవంతమైన మార్పును తీసుకురావాలని ప్రభుత్వం అనుకోవట్లేదని తెలుస్తోందన్నారు. ఈ పరీక్షా సంస్కరణలు కేవలం కంటితుడుపు చర్యలే అని.. గతంలో కూడా ప్రభుత్వం ఇలాంటి హామీలే ఇచ్చిందని పేర్కొన్నారు. 2024 నీట్ ప్రశ్నపత్రం లీకేజీని ప్రస్తావిస్తూ.. ఆ లీకేజీ జరిగినప్పుడు ధర్మేంద్ర ప్రధాన్ విద్యాశాఖ మంత్రిగా ఉన్నారని గొగోయ్ గుర్తు చేశారు. అప్పుడు కూడా ఎలాంటి లీకేజీ జరగలేదని కప్పిపుచ్చడానికి ఆయన ప్రయత్నించారని దుయ్యబట్టారు. సోమవారం భాజపా నేతలు ధర్మేంద్ర ప్రధాన్కు పార్లమెంట్లో ఘన స్వాగతం పలకడాన్ని తప్పుపట్టారు. తప్పును ఎదిరించి.. పోరాట స్ఫూర్తిని చాటిన విద్యార్థులకు గొగోయ్ ధన్యవాదాలు తెలిపారు. నిరసనకారులపై ప్రభుత్వం అమానవీయంగా ప్రవర్తించిందని విమర్శించారు. నిరసనకారుల తలలపై పోలీసులు కొట్టారని కాంగ్రెస్ ఎంపీ ఆరోపించారు. అలా కొట్టాలని వారిని ఎవరు ఆదేశించారని ప్రశ్నించారు. ధర్మేంద్ర ప్రధాన్ను పదవి నుంచి దించి.. ప్రధాని మోదీని భాజపా కాపాడిందని సమాజ్వాదీ పార్టీ చీఫ్, ఎంపీ అఖిలేశ్ యాదవ్ అన్నారు. తమ డిమాండ్లను ప్రభుత్వం అంగీకరించేలా ఒత్తిడి తెచ్చిన యువత నిరసనలను ప్రశంసించారు. దేవాలయాల విరాళాలను దొంగిలించిన వారు.. ప్రశ్నపత్రాల లీకేజీని ఆపలేరన్నారు. కేంద్ర ప్రభుత్వం దేశంలోని వెనకబడిన వర్గాల విద్యా హక్కులను దోచుకుంటోందని ఆరోపించారు. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి వారు దేశంలోని లక్షకు పైగా ప్రభుత్వ పాఠశాలలను మూసివేశారని ఆరోపించారు. కాగా ప్రతిపక్ష నేతల ప్రశ్నలను భాజపా ఎంపీ బన్సూరీ స్వరాజ్ తిప్పికొట్టారు. యూపీఏ హయాంలో 2014కు ముందు ఏకంగా 22 సార్లు ప్రశ్నపత్రాలు లీక్ అయ్యాయని అన్నారు. ఇప్పుడు ప్రధాన్ రాజీనామాకు డిమాండ్ చేసిన కాంగ్రెస్ నేతలు.. అప్పుడు రాజీనామా చేశారా? అని ప్రశ్నించారు.



# ఆ కుర్రాడిది బ్రాడ్‌మన్ టెక్నిక్

### అతడిని ఔట్ చేయడం కష్టం: వైభవ్‌పై ఊతప్ప ఆసక్తికర వ్యాఖ్యలు

భారత క్రికెట్‌లో ప్రస్తుతం ఓ యువ సంచలనం పేరు మారుమోగిపోతోంది. అతడే వైభవ్ సూర్యవంశీ. ఇటీవలే జింబాబ్వేతో జరిగిన మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసి 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్'గా నిలిచిన ఈ టీనేజ్ బ్యాటర్‌పై సర్వత్రా ప్రశంసల వర్షం కురుస్తోంది. ఈ నేపథ్యంలో టీమిండియా మాజీ ఆటగాడు, ఐపీఎల్ విజేత రాబిన్ ఊతప్ప.. వైభవ్ బ్యాటింగ్ శైలిని ఏకంగా క్రికెట్ దిగ్గజం సర్ డొనాల్డ్ బ్రాడ్‌మన్‌తో పోల్చి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. తన యూట్యూబ్ ఛానల్‌లో మాట్లాడిన ఊతప్ప, వైభవ్ బ్యాటింగ్ టెక్నిక్‌లో బ్రాడ్‌మన్ ఛాయలు కనిపిస్తున్నాయని విశ్లేషించాడు. "బ్రాడ్‌మన్ ఆడుతున్నప్పుడు అతడిని కట్టడి చేసేందుకు బౌలర్లు బాడీలైన్ బౌలింగ్ ప్రయోగించేవారు. ఇప్పుడు వైభవ్ విషయంలోనూ అదే జరుగుతోంది. వీరిద్దరి టెక్నిక్‌లో ఒకేరకమైన పోలిక ఉంది. బ్రాడ్‌మన్‌లాగే వైభవ్‌ను కూడా ఎల్‌బీడబ్ల్యూగా ఔట్ చేయడం దాదాపు అసాధ్యం" అని ఊతప్ప వివరించాడు. వైభవ్ కెరీర్ ఇంకా ప్రారంభ దశలోనే ఉన్నప్పటికీ, బౌలర్లు అతడిని ఎదుర్కోవడానికి ఇదే వ్యూహాన్ని అనుసరిస్తున్నారని పేర్కొన్నాడు. అయితే, ఇప్పుడే ఒక అంచనాకు రావడం తొందరపాటు అవుతుందని ఊతప్ప అభిప్రాయపడ్డాడు. "బౌలర్లు వైభవ్ బ్యాటింగ్‌కు ఎలా స్పందిస్తారో చూడాలి. ప్రస్తుతానికి అతని ఆటతీరును అందరూ అర్థం చేసుకుంటున్నారు. వైభవ్ తన అద్భుతమైన స్ట్రైక్‌రేట్‌తో పాటు 40లలో బ్యాటింగ్ సగటును కొనసాగించగలిగితే, అతడు కచ్చితంగా ఒక 'అవుట్‌లయర్' (సాధారణ పద్ధతులకు భిన్నంగా అద్భుతంగా రాణించే ఆటగాడు) అవుతాడు" అని అన్నారు. ఆధునిక క్రికెట్‌లో సాంప్రదాయ పద్ధతులకు భిన్నమైన ఆటగాళ్లు ఎక్కువగా రాణిస్తున్నారని ఊతప్ప తెలిపాడు. "ఇప్పుడు ఆటగాళ్లు సహజసిద్ధమైన ప్రతిభపై ఎక్కువగా ఆధారపడుతున్నారు. అందుకే ఎంఎస్ ధోనీ తనదైన శైలితో విజయవంతమయ్యాడు. ఇప్పుడు వైభవ్ కూడా అదే చేస్తున్నాడు. భిన్నమైన టెక్నిక్‌లు ఇప్పుడు ఆమోదయోగ్యంగా మారాయి. అదే సమయంలో సచిన్ టెండూల్కర్, శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ వంటి వారి సంప్రదాయబద్ధమైన ఆటను కూడా మనం ఆస్వాదిస్తాం" అని ఊతప్ప చెప్పుకొచ్చాడు.



# యువ ఆటగాళ్ల ఆకలే మా బలం..


### జింబాబ్వే సిరీస్ విజయం తర్వాత అయ్యర్

జింబాబ్వేపై టీ20 సిరీస్‌ను 3-0తో క్లీన్‌స్వీప్ చేసిన తర్వాత భారత కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ యువ ఆటగాళ్లపై ప్రశంసలు కురిపించాడు. జట్టులో చోటు నిలబెట్టుకోవాలనే తపన, ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనే ఆకలే జట్టు విజయానికి ప్రధాన కారణమని చెప్పాడు. టీ20 కెప్టెన్‌గా తన తొలి సిరీస్ విజయాన్ని అందుకోవడం ఎంతో ప్రత్యేకమైన అనుభూతినిచ్చిందని వెల్లడించాడు. కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఐర్లాండ్‌పై రెండు, ఇంగ్లండ్‌పై నాలుగు మ్యాచ్‌లు వరుసగా ఓడిపోయామని అయ్యర్ గుర్తు చేశాడు. అయితే జింబాబ్వేపై వరుసగా మూడు మ్యాచ్‌లు గెలిచి క్లీన్‌స్వీప్ చేయడం జట్టులో ఆత్మవిశ్వాసాన్ని పెంచిందన్నాడు. ఫలితాల గురించి కాకుండా జట్టుగా ఒక ప్రమాణాన్ని నిర్దేశించుకుని ఆ దిశగా ఆడటంపైనే దృష్టి పెట్టామని వివరించాడు. యువ పేసర్ మయాంక్ యాదవ్‌ను అయ్యర్ ప్రత్యేకంగా ప్రశంసించాడు. మ్యాచ్‌లో ప్రతి బంతికి ముందు ఏం చేయాలని తనను అడిగేవాడని, నిర్ణయించిన ప్రణాళికను అద్భుతంగా అమలు చేశాడని కొనియాడాడు. అతడి వైఖరి, ఆటతీరు ఈ సిరీస్‌లో ప్రత్యేకంగా నిలిచాయని తెలిపాడు. యువ ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ కూడా జట్టుకు అద్భుతమైన ఆరంభాలు అందించాడని అయ్యర్ చెప్పాడు. తొలి రెండు మ్యాచ్‌ల్లో అతడు ఇచ్చిన శుభారంభం జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషించిందన్నాడు. ఆ తర్వాత ఇషాన్ కిషన్, తిలక్ వర్మ కూడా తమవంతు బాధ్యతను నిర్వర్తించారని పేర్కొన్నాడు. ప్రతి ఆటగాడు తన పాత్రను సమర్థంగా పోషించినప్పుడే విజయాలు సాధ్యమవుతాయని, జింబాబ్వే సిరీస్‌లో అదే జరిగిందని అయ్యర్ అభిప్రాయపడ్డాడు.

# జడేజా రీఎంట్రీ

## కొత్త ఆల్‌రౌండర్‌కు అవకాశం.. శ్రీలంక టెస్టు సిరీస్‌కు భారత జట్టు ఖరారు

శ్రీలంకతో జరిగే రెండు టెస్టుల సిరీస్‌కు భారత జట్టును బీసీసీఐ ప్రకటించింది. గాయం నుంచి కోలుకున్న స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా జట్టులోకి తిరిగి వచ్చాడు. ఐపీఎల్-2026 సమయంలో టెన్నిస్ ఎల్బో గాయంతో జట్టుకు దూరమైన అతడు, పూర్తిగా కోలుకున్నాడు. ఇంగ్లండ్ వన్డే సిరీస్‌లో తొడ కండరాల గాయంతో వాషింగ్టన్ సుందర్ తొలి టెస్టుకు అందుబాటులో ఉండడం లేదు. అతడి స్థానంలో మధ్యప్రదేశ్‌కు చెందిన స్పిన్ ఆల్‌రౌండర్ సారాంశ్ జైన్‌కు తొలిసారి భారత జట్టులో అవకాశం లభించింది. ఇటీవల శ్రీలంక-ఏతో జరిగిన మ్యాచుల్లో ఆకట్టుకున్న సారాంశ్ జైన్ సెలెక్టర్ల దృష్టిని ఆకర్షించాడు. ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో 42 మ్యాచ్‌లు ఆడిన అతడు 131 వికెట్లు పడగొట్టాడు. బ్యాట్‌తో కూడా 1,455 పరుగులు చేసి ఆల్‌రౌండర్‌గా తన సత్తా చాటాడు. దీంతో వాషింగ్టన్ సుందర్ స్థానాన్ని భర్తీ చేసే ఆటగాడిగా అతణ్ని ఎంపిక చేశారు. శ్రీలంక పర్యటనకు ముందు భారత జట్టు ఆగస్టు 7 నుంచి కొలంబోలో నాలుగు రోజుల ప్రాక్టీస్ మ్యాచ్ ఆడనుంది. ఆ తర్వాత తొలి టెస్టు ఆగస్టు 15 నుంచి 19 వరకు గాలేలో, రెండో టెస్టు ఆగస్టు 23 నుంచి 27 వరకు కొలంబోలో జరుగుతుంది. మరోవైపు సాయి సుదర్శన్, జస్ప్రీత్ బుమ్రా తుది ఫిట్‌నెస్ క్లియరెన్స్ వచ్చిన తర్వాతే మ్యాచ్‌లకు



అందుబాటులో ఉంటారని బీసీసీఐ వెల్లడించింది.

భారత జట్టు: శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), కేఎల్ రాహుల్ (వైస్ కెప్టెన్), యశస్వి జైస్వాల్, రిషభ్ పంత్, సాయి సుదర్శన్, ధ్రువ్ జురెల్, రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్, మనవ్ సుథార్, జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, గుర్నూర్ బ్రార్, దేవదత్ పడిక్కల్, సారాంశ్ జైన్.

# టీమిండియాలో కొత్త ముఖం.. వయసు 33.. ఎవరీ సారాంశ్ జైన్?

భారత క్రికెట్‌లో పట్టుదల, నిరంతర శ్రమకు ఫలితం ఎప్పటికైనా దక్కుతుందని మరోసారి రుజువైంది. దాదాపు దశాబ్ద కాలంగా దేశవాళీ క్రికెట్‌లో రాణిస్తున్నా గుర్తింపునకు నోచుకోని మధ్యప్రదేశ్ ఆల్ రౌండర్ సారాంశ్ జైన్, ఎట్టకేలకు 33 ఏళ్ల వయసులో తొలిసారి భారత టెస్టు జట్టు నుంచి పిలుపు అందుకున్నాడు. ఆగస్టులో శ్రీలంకతో జరగనున్న రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ కోసం ఎంపిక చేసిన జట్టులో సెలక్టర్లు అతనికి చోటు కల్పించారు. ఎడమచేతి వాటం బ్యాటింగ్, కుడిచేతి వాటం ఆఫ్ స్పిన్ బౌలింగ్ చేసే సారాంశ్, టీమిండియా వెటరన్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్‌ను తన ఆరాధ్యుడిగా భావిస్తాడు.



### ఎవరీ సారాంశ్ జైన్?

మధ్యప్రదేశ్‌కు చెందిన సారాంశ్ జైన్ తండ్రి సుబోధ్ జైన్ కూడా మాజీ ఫస్ట్-క్లాస్ క్రికెటర్. తండ్రి స్ఫూర్తితో క్రికెట్‌లోకి అడుగుపెట్టిన సారాంశ్, 2014లోనే రంజీ ట్రోఫీలో అరంగేట్రం చేశాడు. అయితే, సుదీర్ఘకాలం పాటు జట్టులో స్థానం కోసం పోరాడాల్సి వచ్చింది. 2022 వరకు కేవలం 8 ఫస్ట్-క్లాస్ మ్యాచ్‌లు మాత్రమే ఆడిన అతను, ఆ ఏడాది మధ్యప్రదేశ్ జట్టు తొలిసారి రంజీ ట్రోఫీ గెలవడంలో కీలక పాత్ర పోషించి వెలుగులోకి వచ్చాడు. నాకౌట్ దశలో 13 వికెట్లు పడగొట్టడమే కాకుండా, ఒక అర్ధ సెంచరీతో జట్టు విజయంలో తన వంతు సహకారం అందించాడు.

ఇక గతేడాది రంజీ సీజన్ అయితే అతని కెరీర్‌లోనే అత్యుత్తమంగా నిలిచింది. బ్యాటింగ్‌లో 57.55 సగటుతో 518 పరుగులు, బౌలింగ్‌లో 20.43 సగటుతో 30 వికెట్లు తీసి ఆల్ రౌండర్‌గా అద్భుత ప్రదర్శన కనబరిచాడు. దీనికి ముందు జరిగిన దులీప్ ట్రోఫీలో సెంట్రల్ జోన్ తరఫున కేవలం రెండు మ్యాచ్‌లలో 16 వికెట్లు, రెండు అర్ధ సెంచరీలు సాధించి "ప్లేయర్ ఆఫ్ ది సిరీస్" అవార్డును గెలుచుకున్నాడు. సారాంశ్ గత నెలలో ఆఫ్ఘనిస్థాన్‌తో జరిగిన ఏకైక టెస్టుకు నెట్ బౌలర్‌గా కూడా సేవలందించాడు.

### సెలక్షన్‌కు కారణం ఇదే

రెగ్యులర్ స్పిన్నర్ వాషింగ్టన్ సుందర్ తొడ కండరాల గాయంతో తొలి టెస్టుకు దూరం కావడంతో సెలక్టర్లు ప్రత్యామ్నాయం కోసం అన్వేషించారు. శ్రీలంక జట్టులో ఎడమచేతి వాటం బ్యాటర్లు ఎక్కువగా ఉండటంతో, ఒక ఆఫ్ స్పిన్నర్ అవసరాన్ని గుర్తించారు. అదే సమయంలో సారాంశ్ జైన్ ఇటీవలే ఇండియా-ఏ జట్టుతో కలిసి శ్రీలంకలో పర్యటించాడు. అక్కడ తొలి మ్యాచ్‌లో సాధారణంగా రాణించినా, రెండో మ్యాచ్‌లో అజేయంగా 70 పరుగులు చేసి, 6 వికెట్లు పడగొట్టి తన ఎంపికకు మార్గం సుగమం చేసుకున్నాడు. ఈ ప్రదర్శనతో సెలక్టర్ల దృష్టిని బలంగా ఆకర్షించి, జాతీయ జట్టులో స్థానం దక్కించుకున్నాడు.

### అరంగేట్రం చేసే అవకాశాలు

శ్రీలంక పిచ్‌లపై ముగ్గురు స్పిన్నర్లతో బరిలోకి దిగాలని భారత జట్టు యాజమాన్యం భావిస్తోంది. రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్ తుది జట్టులో ఉండటం దాదాపు ఖాయం. మూడో స్పిన్నర్ స్థానం కోసం సారాంశ్ జైన్, యువ స్పిన్నర్ మానవ్ సుతార్ మధ్య పోటీ నెలకొంది. ఆఫ్ఘనిస్థాన్‌పై అరంగేట్రంలోనే 7 వికెట్లు తీసి సుతార్ ఆకట్టుకున్నాడు. అయితే, జట్టులో ఇప్పటికే జడేజా రూపంలో ఒక లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ ఉన్నందున, మరొకరిని ఆడించేందుకు యాజమాన్యం మొగ్గు చూపకపోవచ్చు. శ్రీలంక బ్యాటింగ్ లైనప్‌లో ఎడమచేతి వాటం బ్యాటర్లు ఎక్కువగా ఉండటం సారాంశ్ కు కలిసొచ్చే అంశం. ఒకవేళ అతను తుది జట్టులో చోటు దక్కించుకుంటే, 1998లో రాబిన్ సింగ్ తర్వాత 33 ఏళ్ల వయసు దాటాక టెస్టు అరంగేట్రం చేసిన మరో భారత క్రికెటర్‌గా అరుదైన ఘనత సాధిస్తాడు.

# టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఎవరికీ సాధ్యంకాని 'గ్రీవ్స్' ఫీట్!

### ఐదు ఓవర్లు, ఐదు వికెట్లు, ఒక్క పరుగూ ఇవ్వకుండా..

టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఎవరికీ సాధ్యం కాని అద్భుతాన్ని వెస్టిండీస్ ఆల్‌రౌండర్ జస్టిన్ గ్రీవ్స్ ఆవిష్కరించాడు. పాకిస్థాన్‌తో ట్రినిడాడ్‌లో జరుగుతున్న తొలి టెస్టులో వరుసగా ఐదు వికెట్ మెయిడెన్ ఓవర్లు వేసి ప్రపంచ రికార్డు నెలకొల్పాడు. ఈ చారిత్రక ప్రదర్శనతో అతను టెస్టుల్లో తన తొలి ఐదు వికెట్ల హాల్‌ను కూడా నమోదు చేసుకున్నాడు. బ్రియన్ లారా క్రికెట్ అకాడమీ వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్ మూడో రోజు ఆటలో గ్రీవ్స్ ఈ ఘనత సాధించాడు. వెస్టిండీస్ తొలి ఇన్నింగ్స్‌లో 311 పరుగులు చేయగా, బదులుగా పాకిస్థాన్ ఒక దశలో 244/3 పటిష్ఠ స్కోరుతో భారీ ఆధిక్యం దిశగా సాగుతున్నట్టు కనిపించింది. సెంచరీ పూర్తి చేసుకున్న షాన్ మసూద్ క్రీజులో ఉండటంతో పాక్ ఆధిపత్యం చెలాయించేలా కనిపించింది. అయితే, బౌలింగ్‌కు వచ్చిన గ్రీవ్స్ మ్యాచ్ స్వరూపాన్నే మార్చేశాడు. తన అద్భుతమైన స్పెల్‌తో పాక్ పతనాన్ని శాసించాడు. తొలుత మసూద్‌ను పెవిలియన్ చేర్చిన గ్రీవ్స్, ఆ తర్వాత ఆమిర్ జమాల్, అలీ ఉస్మాన్, మహ్మద్ రిజ్వాన్‌లను వరుస ఓవర్లలో ఔట్ చేశాడు. ఈ క్రమంలో ఒక్క పరుగు కూడా ఇవ్వకుండా వికెట్లు తీస్తూ పాక్‌ను కోలుకోలేని దెబ్బ తీశాడు. లంచ్



విరామం తర్వాత బౌలింగ్‌కు వచ్చి మహ్మద్ అబ్బాస్‌ను ఔట్ చేసి, తన ఐదో వికెట్ మెయిడెన్‌తో పాటు కెరీర్‌లో తొలిసారి ఐదు వికెట్ల ప్రదర్శనను పూర్తి చేసుకున్నాడు. మొత్తం 11 ఓవర్లలో 27 పరుగులిచ్చి 5 వికెట్లు పడగొట్టాడు. పాకిస్థాన్ 282 పరుగులకు ఆలౌట్ కావడంతో విండీస్‌కు 29 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం లభించింది. ఇంతకుముందు ఈ రికార్డు ఇంగ్లండ్ పేసర్ స్టువర్ట్ బ్రాడ్ (2016లో దక్షిణాఫ్రికాపై 4 వరుస వికెట్ మెయిడెన్లు) పేరిట ఉండేది. తన ప్రదర్శనపై గ్రీవ్స్ మాట్లాడుతూ.. "క్రమశిక్షణతో బౌలింగ్ కొనసాగించి, వికెట్లు తీయాలని కెప్టెన్ రోస్టన్ ఛేజ్ సూచించాడు. బంతి సహకరించడంతో ఫలితం దక్కింది. ఐదు వికెట్లు తీయడం ఆనందంగా ఉన్నా, మ్యాచ్‌లో ఇంకా చేయాల్సింది చాలా ఉంది" అని తెలిపాడు. అయితే, గ్రీవ్స్ చారిత్రక ప్రదర్శనతో లభించిన ఆధిక్యాన్ని విండీస్ నిలబెట్టుకోలేకపోయింది. మూడో రోజు ఆట ముగిసే సమయానికి రెండో ఇన్నింగ్స్‌లో పాక్ బౌలర్లు విజృంభించడంతో వెస్టిండీస్ 126 పరుగులకే 7 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. దీంతో మ్యాచ్ ఆసక్తికరంగా మారింది.

# ట్రోల్స్‌ను అస్సలు పట్టించుకోవద్దు

## అభిమానులకు అల్లు అర్జున్ సూచన



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తన అభిమానులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. హైదరాబాద్‌లోని యూసుఫ్‌గూడ శౌర్య భవన్‌లో అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన సుమారు 600 మందికి పైగా అభిమానులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన అల్లు అర్జున్, సోషల్ మీడియాలో నిత్యం ఎదురయ్యే అనవసరపు ట్రోల్స్, నెగెటివిటీపై తీవ్రంగా స్పందించారు. నెట్టింట జరిగే దుష్ప్రచారాలను, అనవసర వివాదాలను అస్సలు పట్టించుకోవద్దని, వాటికి ఎలాంటి స్పందన ఇవ్వకుండా సంయమనం పాటించాలని తన అభిమానులకు ఆయన హితవు పలికారు. అభిమానులందరూ సానుకూల ధోరణితో ముందుకు సాగాలని, తమ సమయాన్ని, శక్తిని మంచి పనులకే వెచ్చించాలని బన్నీ ఈ వేదికగా సందేశమిచ్చారు. అభిమానుల ఆప్యాయతకు కృతజ్ఞతలు తెలిపిన ఆయన, వారితో కలిసి ఫోటోలు దిగుతూ సందడి చేశారు. సినిమాల విషయానికి వస్తే.. అల్లు అర్జున్ ప్రస్తుతం అట్లీతో రాకా సినిమా చేస్తున్నాడు ఈ చిత్రంలో దీపికా పదుకొనే కథానాయికగా నటిస్తుండగా.. కళనిధి మారాన్ భారీ బ్జడెట్‌తో నిర్మిస్తున్నాడు. ఈ చిత్రం అనంతరం లోకేష్ కనగరాజ్‌తో సినిమా చేయబోతున్నాడు బన్నీ.

# డిఫరెంట్ లవ్ స్టోరీ.. చెన్నై లవ్ స్టోరీపై నాగచైతన్య



తనకు ప్రేమకథలంటే ఇష్టమన్నారు నటుడు నాగ చైతన్య. కొవిడ్ తర్వాత లవ్‌స్టోరీలు తెరకెక్కట్లేదని తాను బాధపడినట్లు చెప్పారు. కిరణ్ అబ్బవరం హీరోగా వచ్చిన తాజా చిత్రం 'చెన్నైలవ్ స్టోరీ'. ఈ సినిమా ప్రేక్షకాదరణ సొంతం చేసుకోవడంతో సక్సెస్ మీట్ నిర్వహించారు. ఈ ఈవెంట్‌కు నాగచైతన్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కొవిడ్ తర్వాత ప్రేమకథలు రావట్లేదని భయపడ్డా. ప్రేక్షకులు థియేటర్‌లకు వెళ్తారా.. ప్రేమకథలు చూస్తారా? అని అనుకున్నాను. ఇప్పుడు మళ్లీ ఆ ట్రెండ్ ప్రారంభమైంది. 'చెన్నై లవ్‌స్టోరీ'తో మంచి ప్రేమకథను అందించారు. ఇప్పటి వరకూ ఇద్దరు ప్రేమించుకోవడం పెళ్లి చేసుకోవడం ఇలాంటి కథలే చూశాం. కానీ, బ్రేకప్ ప్రేమకథ ఎలా ఉంటుందనేది ఇందులో చూపించారు. ఇప్పటి తరానికి బాగా కనెక్ట్ అయ్యే కథ ఇది. ఇలాంటి స్టోరీలు రావాలని ఎంతో ఎదురుచూశా. ఈ చిత్రం చూసిన తర్వాత చాలా ఆనందించా' అని నాగచైతన్య అన్నారు. సాయి రాజేశ్ ఈ కథను చాలా గొప్పగా రాశారని ప్రశంసించారు. కిరణ్ అబ్బవరం ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కొని ఈ స్థాయికి వచ్చారని నాగచైతన్య అన్నారు. 'క' సినిమా ఈవెంట్‌లో కిరణ్ స్పీచ్ విని తాను ఎంతో బాధపడినట్లు చెప్పారు. సినిమా కోసం కిరణ్ ఎంతో కష్టపడతాడని తెలిపారు. శ్రీ గౌరీ ప్రియ కెరీర్‌లో ఈ సినిమా ఎప్పటికీ నిలిచిపోతుందన్నారు. ఈ చిత్రబృందమంతా ఎంతో కష్టపడి వర్క్ చేసిందని.. కొత్త వాళ్లను ప్రోత్సహించడంలో నిర్మాత ఎస్‌కేఎన్, దర్శకుడు సాయి రాజేశ్ ఎప్పుడు ముందుంటారని తెలిపారు. ఒక సినిమా పోస్టర్ మీద కలెక్షన్‌లు వేయడం కంటే ప్రేక్షకుల ఆదరణ సొంతం చేసుకోవడం నిజమైన విజయమని నాగచైతన్య అన్నారు.



# రిజర్వేషన్లపై తన పేరుతో తప్పుడు ప్రచారాలు



వాటిని నమ్మవద్దని కోరిన నటి శిల్పాశెట్టి రిజర్వేషన్ల అంశంపై తన పేరుతో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న పోస్టులు పూర్తిగా అబద్ధమని, తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని నటి శిల్పా శెట్టి తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు ఆమె ఎక్స్ వేదికగా ఒక ప్రకటన విడుదల చేస్తూ.. తన పేరును ఉపయోగిస్తూ కొందరు కావాలని నిందలు వేస్తున్నారని, అది పూర్తిగా కల్పితమైన వార్త అని స్పష్టం చేశారు. నా పేరును ఉపయోగిస్తూ రిజర్వేషన్లపై వైరల్ అవుతున్న తప్పుడు ప్రకటనలు చూసి తీవ్ర షాక్‌కు గురయ్యాను. ఇది పూర్తిగా కల్పితం మరియు దుర్బుద్ధితో కూడిన చెత్త ప్రచారం. ఇలాంటి ఫేక్ న్యూస్‌ను ఎవరూ నమ్మకండి అంటూ శిల్పా రాసుకొచ్చింది. రిజర్వేషన్ వ్యవస్థను ఉద్దేశించి వైద్యులు, కులాల ఆధారంగా రోగులకు చికిత్స చేయాలంటూ శిల్పా శెట్టి ఇన్‌స్టాగ్రామ్ స్టోరీ పెట్టినట్లుగా ఒక స్క్రీన్‌షాట్ నెట్టింట తీవ్ర కలకలం రేపింది. అయితే ఈ వివాదం ముదరకముందే శిల్పా స్పందించి ఆ వార్తలకు తెరదించింది. ఇక సినిమాల విషయానికొస్తే, శిల్పా శెట్టి ఇటీవల ధ్రువ సర్జా, సంజయ్ దత్, రవిచంద్రన్ ప్రధాన పాత్రల్లో నటించిన 'కేడీ: ది డెవిల్' అనే కన్నడ చిత్రంలో కనిపించారు. ప్రస్తుతం ఆమె 'మా హైనా' అనే ప్రముఖ రియాలిటీ కుకింగ్ షోకి వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్నారు.

# హారర్ థ్రిల్లర్ '418' విడుదల వాయిదా

మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాణంలో రూపొందుతున్న హారర్ థ్రిల్లర్ '418' కోసం ఎదురుచూస్తున్న సినీ అభిమానులకు స్వల్ప నిరాశ ఎదురైంది. జూలై 31న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కావాల్సిన ఈ చిత్రాన్ని వాయిదా వేస్తున్నట్లు చిత్ర నిర్మాణ సంస్థ అధికారికంగా ప్రకటించింది. సోషల్ మీడియా వేదికగా ఈ విషయాన్ని వెల్లడించిన మైత్రీ మూవీ మేకర్స్, సినిమా విడుదలను వాయిదా వేస్తున్నామని తెలిపింది. అయితే ఈ నిర్ణయం వెనుక ఉన్న కారణాలను మాత్రం వెల్లడించలేదు. త్వరలోనే కొత్త విడుదల తేదీని ప్రకటిస్తామని అభిమానులకు హామీ ఇచ్చింది. ప్రస్తుతం చిత్రబృందం విడుదల వాయిదాకు సంబంధించి ఎలాంటి అధికారిక కారణం చెప్పలేదు. దీంతో సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనులు, విజువల్ ఎఫెక్ట్స్, సాంకేతిక అంశాలు లేదా విడుదల ప్రణాళికలో మార్పుల వల్ల ఈ నిర్ణయం తీసుకున్నారా అనే చర్చ సినీ వర్గాల్లో సాగుతోంది. అయితే ఈ అంశాలపై అధికారిక స్పష్టత రావాల్సి ఉంది. '418' ఒక ఇంటెన్స్ హారర్ థ్రిల్లర్‌గా రూపొందుతోంది. ఇప్పటికే విడుదలైన ప్రచార సామగ్రి సినిమాపై ఆసక్తిని పెంచింది. ముఖ్యంగా సస్పెన్స్, భయానక అంశాలతో కథను తెరకెక్కిస్తున్నట్లు ప్రచారం జరుగుతుండటంతో ఈ సినిమాపై ప్రేక్షకుల్లో మంచి అంచనాలు ఏర్పడ్డాయి. ఈ చిత్రంలో ప్రీతి పగడాల కథానాయికగా నటిస్తున్నారు. ఆమెతో పాటు చరణ్ లక్కరాజు, సూర్య రాజ్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. కొత్త తరహా కథాంశంతో తెరకెక్కుతున్న ఈ సినిమాలో ప్రతి పాత్రకూ కథలో ప్రత్యేక ప్రాధాన్యం ఉంటుందని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఈ చిత్రానికి మరో ప్రధాన ఆకర్షణ దర్శకుడు ప్రశాంత్ నీల్ మద్దతు. ఆయన ఈ ప్రాజెక్ట్‌కు అనుబంధంగా ఉండటం వల్ల 418 పై ప్రారంభం నుంచే మంచి బజ్ ఏర్పడింది. ఆయన పేరు జత కావడంతో సినిమా స్థాయిపై ప్రేక్షకుల్లో ఆసక్తి మరింత పెరిగింది. ఈ చిత్రానికి కీర్తన్ నాదగౌడ దర్శకత్వం వహిస్తుండగా, వెంకీ జీజీ సంగీతం అందిస్తున్నారు. హారర్‌తో పాటు థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌ను సమపాళ్లలో మేళవిస్తూ దర్శకుడు సినిమాను రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. విడుదల వాయిదా పడినప్పటికీ, సినిమా విడుదలపై చిత్రబృందం పూర్తి నమ్మకంతో ఉంది. కొత్త విడుదల తేదీని త్వరలోనే ప్రకటిస్తామని మైత్రీ మూవీ మేకర్స్ స్పష్టం చేసింది. దీంతో అభిమానులు ఇప్పుడు కొత్త రిలీజ్ డేట్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# రాశీ ఖన్నా స్టన్నింగ్ మేకోవర్

టాలీవుడ్, బాలీవుడ్‌లలో తనదైన నటన - గ్లామర్‌తో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న కథానాయిక రాశీ ఖన్నా. సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉండే ఈ అందాల భామ... తన లేటెస్ట్ ఫొటోషూట్‌లతో అభిమానులను అలరిస్తుంటుంది. తాజాగా రాశీ తన ఇన్‌స్టాగ్రామ్ లో షేర్ చేసిన బ్లాక్ అండ్ బోల్డ్ లుక్ ఫోటోలు ప్రస్తుతం ఇంటర్నెట్‌ను షేక్ చేస్తున్నాయి. నలుపు రంగు దుస్తుల్లో రాశీ ఖన్నా ఒలికించిన సొగసులు అభిమానులను, నెటిజన్లను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. ఈ ప్రత్యేకమైన ఫొటోషూట్ కోసం ఈ దిల్లీ బ్యూటీ ధరించిన అవుట్‌ఫిట్... మేకప్ తన అందాన్ని మరింత రెట్టింపు చేశాయి. ఫర్ యువర్ రిఫరెన్స్! అనే క్యాప్షన్‌తో పాటు తన స్టైలిస్ట్ శీఫా జే గిలానీ, మేకప్, హెయిర్ అండ్ ఫొటోగ్రఫీ టీమ్‌కి కృతజ్ఞతలు తెలుపుతూ -టేక్స్ ఏ విలేజ్-అని పోస్ట్ చేశారు. బ్లాక్ డ్రెస్‌లో రాజసం ఉట్టిపడేలా రాశీ ఇచ్చిన ఫోజులు, స్టైలింగ్ న భూతో నభవిష్యతి అన్నట్లుగా ఉన్నాయని అభిమానులు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. ఈ ఫొటోలు పోస్ట్ చేసిన కొద్ది నిమిషాల్లోనే సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. అందాల రాశీఖన్నా అభిమానులు, నెటిజన్లు వేల సంఖ్యలో లైకులు, కామెంట్లతో రీ-పోస్ట్‌లు చేస్తున్నారు.-నలుపు రంగు ఇంత అందంగా ఎప్పుడూ లేదు-, -బాలీవుడ్, టాలీవుడ్‌లలో ఒక కొత్త సంచలనం-,-10 అవుట్ ఆఫ్ 10- అంటూ నెటిజన్లు కామెంట్ల సెక్షన్‌లో హార్ట్, ఫైర్ ఎమోజీలతో రాశీ గ్లామర్‌ను ఆకాశానికెత్తేస్తున్నారు.

PRINTED, PUBLISHED & OWNED By Rolla Raghunath Reddy, PRINTED at Teja Cards & Stationery (Printing & Stationery Supplyers) #78-1-26, Thunnuguntla Vari Street Lalapeta, Guntur - 522001.
EDITOR : Rolla Raghunath Reddy, #4-6-13, Library Road, Koritipadu 1st Lane, Near RCM School, Chandramoulinagar Guntur - 522007. Andhra Pradesh. E-mail: bharathprathinidhi@gmail.com Phone No: 8121214342